WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూన్ 5, 2025 | సంపుటి - 21 | సంచిక 259 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

భూమాతను కాపాడుకుంటేనే మానవజాతి మనుగడ

నేడు "ప్రపంచ పర్యావరణ దినోత్సవం"

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

### దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్

అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇందుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు.

న్యూఢిల్లీ, నినాదం:




4లో..



విజయోత్సాహంలో

# ఘోర విషాదం

## బెంగళూరు ఆర్‌సీబీ సభలో అపశృతి

- చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి.. 50మందికి గాయాలు
- భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట
- కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన పోలీసులు
- బెంగుళూరు చేరుకున్న ఆర్‌సీబీ జట్టుకు డిప్యూటీ సీఎం స్వాగతం

**బెంగళూరు,జూన్4(నినాదం):**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. 50మందికి పైడా గాయలయ్యాయి.

తరువాయి2లో..

# తిరగబడ్డ రైతులు

## పెద్ద ధన్వాడలో ఉద్రిక్తత



### గద్వాల జిల్లాలో ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన



- పనులు ప్రారంభించేందుకు కంపెనీ యత్నం
- కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు
- నిలువరించలేకపోయిన పోలీసులు

**జోగులాంబ గద్వాల,జూన్4(నినాదం):**

గద్వాల జిల్లాలో ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళన దిగారు. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన –టె–ంట్లు–, కం–టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు.

తరువాయి2లో..

ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

### బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం

2లో..



టెట్ 2025 పరీక్షల

### షెడ్యూల్ విడుదల

18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్

జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా

### యువగళం

పవన్ కళ్యాణ్‌కు లోకేష్ పాదయాత్ర పుస్తకం

నాటి రాక్షస పాలన కళ్లకు కట్టేందన్న

2లో..





రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు

# నోటీసులు

### మేఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులివ్వలేదు..?

2లో..

- కేసీఆర్ ఏం తప్పు చేశారని ఇచ్చారు
- ఆయనకు నోటీసులు ఇచ్చారంటే.. తెలంగాణకు ఇచ్చినట్లే..
- కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్
- బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదు..?
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది.

హైదరాబాద్, (నినాదం):

### ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం

ఏడాదిలో ఒక్క హామీ అమలు ఏదీ

సూపర్ సిక్స్‌లు కాదు.. సూపర్ స్కామ్‌లు

మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపాటు

2లో..



### ఆపరేషన్ సింధూర్ రాత్రి మెలకువతో ప్రధాని

- ప్రతి నిమిషం దాడులపై ఆరా తీశారు
- మీడియాకు వెల్లడించిన మంత్రి జితేంద్రసింగ్

2లో..

### పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

- అమర్‌నాథ్ యాత్రకు భారీగా భద్రత

న్యూఢిల్లీ, నినాదం:

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మరణించిన నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది.



2లో..

ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై

### ప్రభుత్వం సీరియస్

ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు




### 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

- అప్పుడే కులగణన కూడా జరిగే అవకాశం
- కేంద్ర అధికార వర్గాల వెల్లడి

2లో..



### పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకారం చర్యలు
- కేబినెట్ భేటీలో మంత్రులతో సీఎం చంద్రబాబు

2లో..



# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ–ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ–ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే



ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ–ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండిరచారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు– రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, నినాదం :

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైనదని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు– మృతుల కుటుంబాలకు పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు.

## విజయోత్సాహంలో ఘోర విషాదం

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలించారు.అభిమానులను నియంత్రించేందు కు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్–2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు–న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లి, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.


## తిరగబడ్డ రైతులు

కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ– సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం–టె–నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ– పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు– పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

న్యూఢిల్లీ :

దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడిరచాయి.




దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు– కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిరది. ఎప్పుడు నిర్వహిస్తారనే దాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు.

## టెట్ 2025 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నినాదం:

ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు– డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి –టె–ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం

అమరావతి,జూన్4(నినాదం):

యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు–గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.

## పాలన చేతగాని కాంగ్రెస్

సిద్దిపేట, నినాదం:

కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్లు ఏర్పాటు– చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.

## ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం

తిరుపతి,జూన్4(నినాదం):



కూటమి ప్రభుత్వం అధికర్మలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా.. ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా? అని ప్రశ్నించారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పక్కనపెట్టి.. సూపర్ స్కామ్‌లు చేస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారన్నారు. చంద్రబాబు వచ్చాక టీ–డీపీ నేతలకు పదవులు వచ్చాయని, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారని రోజా ఎద్దేవా చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పార్టీ నేతలు 'వెన్నుపోటు– దినం' కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నగరిలో నిర్వహించిన వెన్నుపోటు– దినంలో ఆర్కే రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'సంవత్సరం అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా?. సూపర్ సిక్స్ పక్కనపెట్టి సూపర్ స్కామ్‌లు చేస్తున్నారు. . వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారు. మా నేతలపై కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టము. అని అన్నారు.

## ఆపరేషన్ సింధూర్ రాత్రి మెలకువతో ప్రధాని



న్యూఢిల్లీ, జూన్4(నినాదం):

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడిరచారు. అర్ధరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోదీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడిరచారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోదీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయా బలగాలకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఒక స్పష్టత ఏర్పడిరదన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఖచ్చితమైన టార్గెట్‌తో.. సంయమనంతో చేసిందని స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం ఉగ్రవాద స్థావరాలు, వాటి మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చేసుకుందే కానీ.. పౌరులు, ఆ దేశ సైనికులను టార్గెట్‌గా చేసుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడి చేసి.. పౌరులతోపాటు– సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని వివరించారు. దీంతో భారత్ ప్రతీకార చర్యలకు దిగిందని.. పాకిస్థాన్‌లోని కీలకమైన సైనిక స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు.

### పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

అలాంటి తరుణంలో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు. ఈ అమర్‌నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు– చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు– చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.


## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

హైదరాబాద్,జూన్4(నినాదం):

హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్‌ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు– అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

## నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

అమరావతి : ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు– చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.



IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT LB NAGAR

O.S. No. 350 OF 2025
BETWEEN:
Paladi Prakash and others ......Plaintiffs

AND
The Thasildar Saroornagar Mandal
All concerned ...Defendants

To
All concerned
(Defendant No.2)

Take notice that the plaintiffs herein have filed the above suit for Declaration to declare the Plaintiffs as legal heirs and successors of **late Paladi Varalaxmi** That, the above case is posted on 24-06-2025 for objections if any. As such if any person or persons have any objection then they may approach the Hon'ble court and put forth their objection if any on the above referred date at 10:30 A.M, before the Hon'ble court failing which order will be passed basing on the availablerecord.

(BY THE ORDER OF THE COURT)

RAJESH KSHIRSAGAR
SAI SHAKTHI RAO
S.ANVESH
ADVOCATE,
Flat No.209, Sylvan Shelter Apartments,
Gaddiyanaram, Mythrinagar, Dilsukhnagar, Hyderabad.

IN THE COURT OF HON'BLE I ADDITIONAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KHUSHAIGUDA
O.S. No.288 OF 2025

BETWEEN:
Yelamala Swarna Latha & others ...Plaintiffs

AND
The Commissioner Boduppal Municipality, & others .....Defendants

To
All concerned .....(Defendant No.3)


Take notice that the plaintiffs herein have filed the above suit for Declaration to declare the Plaintiffs as legal heirs and successors of **late Sri Yelamala Yadagiri** and Consequently to direct the Defendant No.1 to mutate the name of the plaintiffs in the concerned register maintain by them in respect of suit schedule property i.e All that the Land no.1 in Sy.No. 128, 129, 135 to 138 admeasuring 444.4 Sq.yards Sq.yards, situated at Chengicherla Village, Boduppal, (Presently Medipally Mandal,) Presently Medchal Malkajgiri District That, the above case is posted on 23-06-2025 for objections if any. As such if any person or persons have any objection then they may approach the Hon'ble court and put forth their objection if any on the above referred date at 10:30 A.M, before the Hon'ble court failing which order will be passed basing on the available record.

(BY THE ORDER OF THE COURT)

RAJESH KSHIRSAGAR
SAI SHAKTHI RAO
S.ANVESH
ADVOCATE,
Flat No.209, Sylvan Shelter Apartments,
Gaddiyanaram, Mythrinagar,
Dilsukhnagar, Hyderabad.

# గ్రామాల్లో కనిపించని ఉపాధి..!

- **ఉపాధి పని దినాలు కుదింపు**
- **ఉసురుమంటున్న పల్లె ప్రజానీకం**
- **పనులను పరివేక్షణకై యుక్తధారమొబైల్ యాప్**
- **కేంద్ర ప్రభుత్వ విధానాలపై గ్రామీణ ప్రజల అసహనం**



**కోదాడ,జూన్ 4(నినాదం న్యూస్):** చేతినిండా పని కల్పించి గ్రామీణ ప్రాంతాలనుంచి వలసలు నివారిస్తున్న ఉపాధి హామీ పథకం స్టీరింగ్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం తూట్లుపొడుస్తోందా.. ఇప్పటి వరకూ రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్రంచేతికి వెళ్లనుందా.. ఇకపై పనుల కల్పన, అంచనా ప్రక్రియను కేంద్ర మేపర్యవేక్షించనుందా..ఇందులో భాగం గానే నూతన మొబైల్ యాప్ తీసుకొచ్చిందా.. రాష్ట్ర ప్రభుత్వం పాత్ర నామమాత్రంగా కానుందా.. అంటే అవుననే సమాధానం వస్తోంది. వలసల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు జరిగాయి. అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పచ్చ జెండ ఊపింది.గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు చేతినిండా అందుబాటులో ఉపాధి కల్పిస్తూ వలసల నివారిస్తున్న జాతీయ ఉపాధి పథకంలో ఉన్న పనిదీనాల సంఖ్యను గణనీయంగా తగ్గించడంతో కూలీల నుంచిఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. 2005 రూపకల్పన జరిగినా ఈ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా కూలీలకుఉపాధికల్పిస్తున్నారు. .ఏపీఓ, ఎంపీడీఓలకు పర్యవేక్షణలో ఈ పథకం కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం యుక్తధారమొబైల్ సరికొత్త మొబైల్ యాప్ తీసుకొచ్చింది. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులను తన అజమాయిషీలో నిర్వహించేందుకు కేంద్రం సర్వంసిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయో, ఏ ప్రాంతంలో ఏ పని ఎప్పుడు పెట్టాలి. అంచనాలు ఎలా వేయాలి, బిల్లులు చెల్లింపులుఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి. యుక్తధారమొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైంది. తొలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఫలితాలు ఆశాజనకంగా ఉంటే రెండో దశలో జిల్లాలోని అన్నిగ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తారు. . అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా వరిధిలోని ప్రతి మండలంలో పైలెట్ గ్రామంగా ఒక గ్రామాన్ని ఉపాధి పథకాన్ని పర్యవేక్ష అధికారులు ఈ యాప్ కింద గుర్తించారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం నిధులుద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుంటుందా, ఈ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరిపర్యవేక్షణలో విధులు నిర్వర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం చెబుతోంది. అవినీతి నిర్మూలించాలంటేకఠిన నిబంధనలు తీసుకురావాలే తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడమేంటనే వాదన కూడా వినిపిస్తోంది. దీని వలన పనుల కల్పన తగ్గే అవకాశంఉంటుందని అంటున్నారు. ఈ యాప్ వలన ఉపాధిహామీ పథకంపై రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోతాయన్న విమర్శలు లేకపోలేదు. ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలుసామూహికంగా ఒక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులుబాటు కల్పించారు. దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్ అంటారు. దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి. ఇదిలా ఉండగా ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో కూలీల పని దినాలు గణనీయంగా తగ్గిపోయాయి సూర్యాపేట జిల్లాలో 2020 21 సంవత్స రంలో 76.35 లక్షలు, 2021 22 సంవత్సరంలో 74.83 లక్షలు, 2022 23 సంవత్స రంలో 63 .02 , 2023 24సంవత్స రంలో 55. 10లక్షలు, 202425 సంవత్స రంలో 57.41 లక్షలు, అదే 2025 26 ఆర్థిక సంవత్స రంలో కేవలం 32.92 లక్షల పని దినాలు మాత్రమే లేబర్ కేటాయించారు. దీంతో గణనీయంగా ఉపాధి హామీ పథకం కూలీల పని దినాలు తగ్గిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విధానాపరమైన నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లుకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

**రుణగ్రహీతల పేరు/చిరునామా/ఖాతా నెం.**

1. శ్రీ కుమార స్వామి ఉర్ఫు ....రుణగ్రహీత, 2. శ్రీమతి పద్మ ఉర్ఫు ...సహ-రుణగ్రహీత, ఇం.నెం. 8-2-69/డి/5, రామచంద్రాపురం కాలనీ, కరీంనగర్, హనుమాన్ దేవాలయం దగ్గర, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505001. రుణ నెం. **AP/WGL/KRNR/A000000013.** డిమాండ్ నోటీసు తేది & మొత్తం: **24.11.2022 & రూ. 35,45,640/-**, భౌతిక స్వాధీనతా తేది: **31.05.2025. 30.06.2025** నాటికి రావలసిన బకాయి మొత్తం: **రూ. 29,74,975.**

ఆస్తి యొక్క షెడ్యూల్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, కట్టరాంపూర్ ఏరియా (భగత్ నగర్) వద్ద సర్వే నెం. 926/బిలో మొత్తం 161.00 చ॥గ॥లు గల ప్లాట్ నెం. 11లో 828.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 6, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 10, దక్షిణం: ప్లాట్ నెం. 12.

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
తేది: 05.06.2025, సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కరీంనగర్ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**INCRED FINANCIAL SERVICES LIMITED**
**(Formerly known as KKR Financial Services Ltd.)**
InCred finance
నమోదిత కార్యాలయం: యూనిట్ నెం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400051.
**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద నోటీసు.**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8(1)ను అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు/ల ప్రకారము సంబంధిత రుణగ్రహీతలను ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు/ల స్వీకరణ తేది/సదరు నోటీసు(ల) తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీత/లు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తి/లను దిగువ సంతకముదారు ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తి/లతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక జరిపినట్లయితే **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు రుణ ఒప్పందం ప్రకారం దానిపై వడ్డీ క్రింద వర్తించును. చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను వినియోగించుకొనగలరని రుణగ్రహీత అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| రుణ ఒప్పందం నెం./రుణగ్రహీత(ల)/హామీదారు(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| రుణ ఒప్పందం నెం. **LNMUM54624-257058114** 1. సపావత్ దేవిక, 2. ఎస్ హరికిషన్ | **29.03.2025 & 22.03.2025** నాటికి రూ. **92,51,491.28** (రూపాయలు తొంభై రెండు లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల తొంభై ఒక్కటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) |
| స్వాధీనతా తేది & స్వాధీనత రకం: **04.06.2025** & లాంఛనప్రాయ స్వాధీనత | |
| తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క షెడ్యూల్ | |
| ఆస్తి: ఎల్.బి.నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥, తుల్జా భవాని నగర్ వద్ద బ్లాక్ నెం. 3, వార్డు నెం. 8, సర్వే నెం. 60లో 244.44 చ॥గ॥లు లేదా 204.44 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 79 (రెండు భాగాలు, ప్లాట్ నెం. 79 పడమటి భాగము-విస్తీర్ణము 204.44 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 79 తూర్పు భాగము-విస్తీర్ణము 40 చ॥గ॥లు)లో ఒక్కొక్క అంతస్తు 2100 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో మొత్తం 6300 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్, మొదటి & రెండవ అంతస్తులతో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ గృహము (జి+2తో కూడినది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 80, తూర్పు: ప్లాట్ నెం. 78, పడమర: 40' వెడల్పు రోడ్డు. | |

పైన తెలిపిన విధంగా సదరు రుణగ్రహీతలు **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి చెల్లించుటలో విఫలమైతే ఐఎఫ్ఎస్ఎల్ పైన తెలిపిన పార్టీల వ్యయప్రయాసాల మేరకు నష్టపూచీపై వర్తించు రూల్స్ మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రిందపై సెక్యూర్డ్ ఆస్తులపై ముందుకు సాగెదరు.
ప్రదేశం: తెలంగాణ సం/- ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి
తేది: 05.06.2025 (ఇంతకుముందు కెకెఆర్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు : ప్రమాదంలో ఒకరు మృతి



**కోదాడ (రూరల్),జూన్ 4(నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనాన్ని వెనకవైపు నుండి కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండలం పరిధిలోని ఆర్టీవో చెక్పోస్ట్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లాకు చెందిన కారంపూడి మండలానికి చెందిన.... నా రోజు దామోదర చారిఏరాఘవ (35) కోదాడలో నివాసం ఉంటూ రామాపురం క్రాస్ రోడ్ నందు మైన్ మేక్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నందు సైట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పని చేస్తాడు. అతను రోజువారీగా బుధవారం సైతం కంపెనీ కి వెళ్లి విధులు పూర్తి అయిన తర్వాత సాయంత్రం తన యొక్క మోటార్ సైకిల్ పై కోదాడకు వస్తుండగా సాయంత్రం 6 గంటల సమయంలో మార్గమధ్యలో ఆర్టీవో చెక్పోస్ట్ వద్దకు వచ్చేసరికి విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా మోటార్ సైకిల్ ను వెనుక వైపు నుండి టక్కరి ఇవ్వగా మృతుడు రోడ్డు మీద పడి అక్కడే మరణించినట్లుగా తెలిపారు. అదే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన గల మరో క్రెటా కారుకు టక్కర్ ఇవ్వగా క్రెటా కారు రోడ్డు పక్కన గుంతలో పడి డ్యామేజ్ అయినది. మృతుడి భార్య అయిన నా రోజు రాధా ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ అయిన షేక్ నిజాముద్దీన్ పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



**మహేశ్వరం, జూన్ 4 (నినాదం న్యూస్) :** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, ఎమ్మెల్యే సాహెబ్ అబ్దుల్ హసన్ సీనియర్ నాయకులు ఫరాహన్ ఖాన్ అధికారులను కోరారు. హైదరాబాద్ జిల్లా చంద్రయ న్న గుట్ట నియోజకవర్గం ఎన్ ఎస్ సి డివిజన్ కార్పొరేటర్ ఆదేశంతో డివిజన్ పరిధిలోని నవాబ్ సాహెబ్ కుంట డివిజన్ 47 పరిసరాల ప్రాంతాల్లో దోమల నివారణకు అవగాహన కల్పించారు. ప్రాంతాలలో ఆయన మలేరియా సిబ్బందితో కలిసి ఫాగింగ్ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది క్రమంతప్పకుండా ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్, ఎండి అజాం, నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 4 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లో గల పారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భీమేశ్వరరావు, లక్ష్మిల కుమార్తె ఉత్తీర్ణ వివాహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పునారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు.

# ప్రాణాలతో ఇసుక లారీల చెలగాటం

- **సామాన్య ప్రజలు నడవడానికి దారేది**
- **మల్లారం క్వారీ నిర్వాహకం ప్రజలకు ప్రాణ భయం**
- **కమీషన్‌కే లోడింగ్.. లారీల పోటాపోటీ**
- **లారీ లోడింగ్‌కు కమీషన్లు .. లక్షల్లో దందా..**
- **ప్రజల ఆవేదన పట్టని పాలకుల అధికారులు**





**మల్హర్,జూన్ 04 (నినాదంన్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రమైన తాడిచర్ల నుంచి కొయ్యూరు, భూపాలపల్లి,కాటారం వెళ్లాలంటే మండల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పడరాని పాట్లు పడుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం ఇసుక క్వారీ నిర్వాహకం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ఇసుక క్వారీ యజమానులు చేస్తున్న దృష్ట నిర్వాకం వల్ల సామాన్య ప్రజలు తల్లడిల్లుతున్నారు. క్వారీ యజమానులు ఒక్కోలారీ సిరియల్ పద్ధతిలో లోడింగ్ చేసేందుకు రూ 1000 రూపాయలు వసూలు చేస్తుండగా సీరియల్ తరహాలో కాకుండా వక్రమార్గంగుండా లోడింగ్ చేసేందుకు రూ 2500 రూపాయలు వసూలు చేస్తున్నారు. దీంతో లారీ డ్రైవర్లు సీరియల్ లో ఉంటే రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండడంతో 2500 సమర్పించి రోడ్డు మార్గాన మరో క్యూలైన్లో వెళ్లడం వల్ల రోడ్డుకు ఇరువైపులా లారీలు నిలిచి సామాన్య ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కాగ బుధవారం మల్లారం ఇప్పల క్రాస్ నుంచి క్వారీ వరకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు క్వారీ నిర్వాహకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి క్వారీ యజమానుల జాగీరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికులు ఇంత ఇబ్బందులు పడుతున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ యజమానులు కమీషన్లు తీసుకుని లోడింగ్ చేయడం మూలంగా రహదారిపై ప్రజలు ప్రయాణం చేసేందుకు దారేది అంటూ అసహనం వ్యక్తం చేశారు.

**ఒక్కో లారీ లోడింగ్ లక్షల్లో దందా మామూళ్లే పర్యవేక్షణ లేమికి కారణమా..?**

మల్లారం క్వారీ యజమానులు రోజుకు సుమారు 200కు పైగా లారీలను లోడింగ్ చేస్తూ అక్రమ మార్గంలో సుమారు 2 లక్షల రూపాయలకు పైగా వసూలు చేస్తు అక్రమంగా దోచుకుంటున్నట్లు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోకుండా ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో క్వారీ యజమానులు వసూలు చేస్తున్న లోడింగ్ వసూళ్లలో అధికారులకు సైతం మామూళ్లు ముట్టడం మూలంగానే పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మల్లారం క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**రోడ్డు క్వారీ యజమానుల జాగీరా...**

పోచయ్య.. వల్లెంకుంట సామాన్య ప్రజలం రోడ్డు వెంట వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నాం. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కు వెళ్లాలంటే రోడ్డు మార్గాన వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఒ వైపు ఇసుక లారీల చక్రాల కింద పడి నలిగి ఎందరో చనిపోతున్న ఘటనలు చూస్తున్నాం. అదే కాకుండా సామాన్య ప్రజలు మెరుగైన వైద్యం కోసం వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గాన ఆలస్యం జరిగి ప్రాణాలు కోల్పోవడమేనా ఈ రోడ్డు క్వారీ యజమానుల జాగీరా...

## దమ్మైగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణంపై పలు అనుమానాలు

**- కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా చేపడుతున్న నిర్మాణాలు**



**కీసర ప్రతినిధి, జూన్ 04, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధి సర్వే నంబర్ 139లో ప్లాట్ నెంబర్ 56, 58,74 లో ఎటువంటి అనుమతులు లేకుండా నాలుగు రేకుల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు ఇట్టి సర్వే నంబర్లో కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వబడింది అయినా కానీ కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి తమకు ఇష్టం వచ్చినట్టు నిర్మాణాలు చేపడుతున్నారు ఇట్టి నిర్మాణాల గురించి అధికారులకు తెలియదా లేక తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్నారా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి కావున అధికారులు తక్షణమే స్పందించి అట్టి అనుమతులేని నిర్మాణాల పై చట్టరిత్యమైన చర్యలు తీసుకోగలరని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## భూ సమస్యల తక్షణ పరిష్కారం భూభారతి - ఆర్డీవో రమణారెడ్డి



**చింతపల్లి, జూన్4 (నినాదం న్యూస్) :** రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ రమణారెడ్డి అన్నారు. మండలంలోని కొక్కిరాల గౌరారం లో బుధవారం నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో దశల వారీగా ఈనెల 18వ తారీకు వరకు భూభా రతి రెవిన్యూ సదస్సులను నిర్వహించి ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్య లను సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. పాస్బుక్ లో సర్వేనెంబరు తప్పుగా నమోదైన, పాస్బుక్ ప్రకారం ఉండవ లసిన దాని కన్నా ఎక్కువ, తక్కువ భూమి ఉన్నా, గతంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ అయ్యి ఆన్లైన్ లో వివరాలు కనిపించకుండా ఉన్న టెక్నికల్ సమస్యలు, పూర్వీకుల భూమి సాగు చేస్తూ వారసులకు పౌతి అవకుండా అడ్డుగా ఉన్న టెక్ని కల్ సమస్యలు భూభారతి లో పరిస్కరించవ చ్చు అన్నారు. పట్టాదారు పాసుపుస్తకం లో భూ యజమాని పేరు, సంబంధీకుల పేర్లు కులం తప్పుగా నమోదైనా సరి చేయవచ్చన్నారు. సాదా కాగితాలపై రాసుకొని కొనుగోలు చేసిన భూము లకు సంబంధించి 2020 అక్టోబర్, డిసెంబర్ నాటికి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న, సుకోవాల్సి ఉన్న వారి భూసమస్యలు, ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ పట్టాలేనివారి సమస్యలు పరిష్కారం చేయడానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తు చేసు కున్న వారి దరఖాస్తులను కార్యాలయంలో ఆన్లైన్ చేసి ఆగస్టు 15 లోపు పరిష్కరించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకాంత్ శర్మ, డిప్యూటీ తాసిల్దార్ ఎండి. అర్షద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రామారావు, సునీత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం.. నాణ్యమైన విద్యను పొందుదాం

- **తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి**
- **రెండవ రోజు టీఎస్ యుటిఎఫ్ ప్రచార జీపు జాత**
- **వికారాబాద్ గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం**



**కొడంగల్ ,జూన్ 04 (నినాదం న్యూస్):** పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దామని, ప్రభుత్వ బడులు నిలబడాలని చదువులో అంతరాలు పోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం లు అన్నారు, టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదు ప్రచార జాతా రెండవ రోజు బోంరాస్ పేట్ మండల కేంద్రంలో ప్రారంభమై కొడంగల్, దౌల్తాబాద్, దుద్యాల మండలాలలో కరపత్రాలు పంచుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం లు ప్రచార జాతాను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలన్నారు, ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయన్నారు,ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందన్నారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర గౌడ్, అంబేద్కర్ యువజన ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు లు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు, తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అన్నారు, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందన్నారు,ఈ ప్రచార జాతాలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహులు గౌడ్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్. యుటిఎఫ్ జిల్లా నాయకులు ముత్యప్ప. శివరాజ్. రత్నం.జమున. సుశీలమ్మ. యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ గౌరారం గోపాల్. ఎండి అలీముద్దీన్. గుంజ వెంకటయ్య. నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మరోమారు కోరలు చాస్తోన్న
# కరోనా

సంపాదకీయం

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడిరచిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడిరచిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు– అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది.పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది.ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగింస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి.

గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# భారత్‌కు అందని
# జి-7 సదస్సు ఆహ్వానం



**దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్**



అనూహ్యంగా జి–7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇందుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్–పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు–ప్రపంచం ఎదుర్కొంటు–న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు– జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొనను న్నారని, వీరితోపాటు– బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు–న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు– ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# హిందూ జాతీయవాది గోల్వాల్కర్

**జూన్ 5...గోల్వల్కర్ గురూజీ వర్ధంతి**

గురూజీగా ప్రసిద్ధులైన మాధవ్ రావ్ సదాశివ రావ్ గోల్వల్కర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు రెండవ సర్ సంఘ్ చాలక్.) గోల్వాల్కర్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా పరిగణించ బడ్డారు . ఆర్ఎస్ఎస్‌గా నేడు అందరికీ సుపరిచితమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బహు ముఖాలుగా విస్తరించడానికి కీలకమైన భూమిక పోషించినవారు గోల్వాల్కర్. " హిందూ రాష్ట్రం " అని పిలువబడే ఒక సాంస్కృతిక దేశం భావనను ముందుకు తెచ్చిన మొదటి వ్యక్తి, ఇది "అఖండ భారత్ సిద్ధాంతం" , భారత దేశంలోని ప్రారంభ హిందూ జాతీయవాద ఆలోచనాపరులలో గోల్వాల్కర్ ఒకరు.



గోల్వాల్కర్ మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలోని రామ్‌టెక్‌లో మరాఠీ కర్హాడే బ్రాహ్మణ కుటుంబంలో సదాశివరావు, లక్ష్మీబాయి దంపతులకు ఫిబ్రవరి,19-1906 న జన్మించారు. ఆయన తండ్రి పేరు సదాశివ రావ్. తల్లి లక్ష్మీబాయి ఉపాధ్యాయిని. పుట్టినప్పుడు 'మాధవ్' అని పేరు పెట్టారు. ఒక వ్యక్తి పేరు, తర్వాత తండ్రి పేరు, ఇంటి పేరు జోడించడం మహారాష్ట్రలో సంప్రదాయం. అలా మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అయ్యారు. గోల్వల్కర్ బాల్యాన్ని నాగపూర్ లో గడిపారు.

గోల్వాల్కర్ నాగ్‌పూర్‌లోని మిషనరీ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థ అయిన హిస్లోప్ కాలేజీలో చేరారు. కళాశాలలో, అతను క్రైస్తవ మతస్తులు హిందూ మతాన్ని అవమానించడంపై మండిపడ్డారు. హిందూ మతం రక్షణ కోసం తపించారు. గోల్వాల్కర్ హిస్‌లాప్ కాలేజీని వదిలి వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వ విద్యాల యంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని, 1929లో జీవశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. మదన్ మోహన్ మాలవీయచే ప్రభావితు డయ్యారు. గోల్వాల్కర్ సముద్ర జీవశాస్త్రంలో డాక్టరేట్ పొందేందు కు మద్రాసు వెళ్ళారు.ఆయన తండ్రి పదవీ విరమణ కారణంగా దానిని పూర్తి చేయలేక పోయారు. తర్వాత బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో మూడు సంవత్సరాలు జంతుశాస్త్రం బోధించారు. ఆయన గడ్డం, పొడవాటి జుట్టు, సాధారణ వస్త్రం కారణంగా విద్యార్థులు "గురూజీ" అని పిలిచారు. ఆయన జీవితాంతం అదే పేరుతో పిలువ బడ్డారు. గోల్వాల్కర్ నాగ్‌పూర్‌కు తిరిగి వచ్చి, 1937లో న్యాయ పట్టా పొందారు.

హెడ్గేవార్, గోల్వాల్కర్‌పై ఎక్కువ ప్రభావం చూపారు. హెడ్గేవార్ ఆయనను లా డిగ్రీని అభ్యసించ మని ప్రోత్సహించారు. 1934లో, హెడ్గేవార్ ఆయనను నాగ్‌పూర్ ప్రధాన శాఖకు కార్యదర్శిగా (కార్యవాహ) నియమించారు. లా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించిన తర్వాత, హెడ్గేవార్ ఆయనకు అకోలా ఆఫీసర్స్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పగిం చారు.

నాగ్‌పూర్‌లోని ఐదుగురు రాష్ట్ర స్థాయి సంఘ చాలక్ (డైరెక్టర్లు) హెడ్గేవార్ నిర్ణయాన్ని ప్రకటించారు. గోల్వల్కర్ ఆర్.యస్.యస్. సర్ సంఘ్ చాలక్ అయ్యారు. 30 సంవత్సరాలకు పైగా ఆరెస్సెస్ నాయకులుగా, గోల్వాల్కర్ దానిని భారత దేశం లోని బలమైన మత – రాజకీయ సంస్థలలో ఒకటిగా చేసారు. దాని సభ్యత్వం ఒక మిలియన్‌కు పైగా విస్తరించింది. ఇది 50 ఫ్రంట్ ఆర్గనైజేషన్‌ల ద్వారా రాజకీయ, సామాజిక, మత, విద్యా మరియు కార్మిక రంగాలలోకి విస్తరించింది సంఘ్ పరివార్ లోని అన్ని సంస్థల వెనుక గోల్వల్కర్ కృషి ఉంది. గురూజీ 1973 జూన్ 5న న నాగపూర్ లో కాన్సర్ తో మరణించారు.

రాము కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## కెసిఆర్ పాలన నాటి
# అభివృద్ధి ఏదీ

**మాజీమంత్రి వేముల విమర్శలు**

నిజామబాద్ :

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమిలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన ఆభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు.14 ఏండ్ల



సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండిరటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు.

## భూమాతను కాపాడుకుంటేనే
# మానవజాతి మనుగడ




**(05 జూన్ "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా)**

ఐరాస నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని 1973 నుంచి "యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (ఐరాస పర్యావరణ కార్యక్రమం)"ను నిరంతరం నిర్వహించడం కొనసాగుతూ వస్తున్నది. పర్సావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే మనకు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటో మొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికివేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

**ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:**

05 జూన్ 2025న ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "ప్లాస్టిక్ కాలుష్య వ్యతిరేక పోరాటం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి



రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్థిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

**మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:**

ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించే విషయం కాదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అందరూ తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితం కోరుతూ జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా చూసుకోవడంతో పాటు పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యం. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి.

మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు



**నేరంచేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు**

**జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు**

**జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకారం చర్యలు**

**కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు**

**అమరావతి, జూన్ 4 (నినాదం):** ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయ పడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
SBFC
రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నెం.-103, 1వ అంతస్తు, సి & బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటిఎస్ నెం.95ఎ, 127, అంధేరీ కుర్లా రోడ్, చాకల గ్రామం, అంధేరీ (ఈ), ముంబై-400059. టెలిఫోన్: +912267875300. ఫ్యాక్స్: +91 2267875334. www.SBFC.com. కార్పొరేట్ గుర్తింపు నెంబర్: U67190MH2008PTC178270

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం జూన్ 16, 2025న ఉ. 10.30 గంటలకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా దిగువ బ్రాంచ్ చిరునామాలో నిర్వహించబడును. వేలం వేయబడే బంగారు ఆభరణాలు వారి బకాయిలు చెల్లించడంలో విఫలమైన మా వివిధ కస్టమర్ల రుణ ఖాతాలకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలం వేయబడే బంగారు ఆభరణాలు బ్రాంచ్ వివరాలతో క్రింద పేర్కొన్న వివిధ కస్టమర్ల కోసం కస్టమర్ ఐడి యొక్క అన్ని లింక్ చేయబడిన ఖాతాలకు చెందినవి.

**ఒంగోలు బ్రాంచ్ చిరునామా:** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఎఆర్‌ఎన్ కాంప్లెక్స్, కమర్షియల్ బిల్డింగ్ నం: 37-1-169, సెకండ్, కర్నూలు రోడ్, సరోజ్ మయూరి థియేటర్ పక్కన, కెబి రెసిడెన్సీ ఎదురుగా, ఒంగోలు, ఆం.ప్ర.- 523002, ఒంగోలు. AP00292130, AP00528381, AP00533260, AP00556907, AP00566853, AP00577461, AP00604900, AP00606858, AP00616111, AP00627232, AP00638899
**రాజమండ్రి బ్రాంచ్ చిరునామా:** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నెం. 6-3-1, 1వ అంతస్తు, చల్లపల్లి వారి వీధి, టి- నగర్, రాజమండ్రి అర్బన్, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533101, రాజమండ్రి, AP00267261
**గుంటూరు బ్రాంచ్ చిరునామా:** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, 6-10-27, 10/1, శ్రీ నిలయం, 2వ అంతస్తు, ఎదురుగా. స్వగృహ ఫుడ్స్, అరండల్‌పేట్, గుంటూరు, AP00502017, AP00512733, AP00528771, AP00585818, AP00650894, AP00671490
**ఏలూరు బ్రాంచ్ చిరునామా:** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, 23బి-593/1, సావిత్రూ కాంప్లెక్స్, 1వ అంతస్తు, ఈదరవారి వీధి, యాక్సిస్ బ్యాంక్ పక్కన, ఆర్.ఆర్.పేట, ఏలూరు (ఆంధ్రప్రదేశ్), AP00278301, AP00278495, AP00413459, AP00666463
**నెల్లూరు బ్రాంచ్ చిరునామా:** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం: 16-2-561, శంకర అగ్రహారం, ఇందిరా భవన్ రోడ్, కొత్త హాల్ దగ్గర, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, ధనలక్ష్మి బ్యాంక్ పైన, నెల్లూరు జిల్లా, పిన్ కోడ్: 524001, నెల్లూరు, AP00213637, AP00325920, AP00504178, AP00515472, AP00516205, AP00530227, AP00538817, AP00580613, AP00625295, AP00638500, AP00662079
**వైజాగ్ బ్రాంచ్ చిరునామా :** ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 43-9-205, గ్రౌండ్ ఫ్లోర్, సుబ్బలక్ష్మీనగర్, రైల్వే న్యూ కాలనీ, ఎదురుగా: మోర్ సూపర్ మార్కెట్, విశాఖపట్నం - 16, ఆంధ్రప్రదేశ్, 530016. వైజాగ్, AP00422663, AP00625162, AP00630145, AP00636106, AP00651035, AP00726847

మరిన్ని వివరాల కొరకు ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ సంప్రదించు నంబర్(లు)ను 18001028012 (ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయాల్సిన ఖాతాల సంఖ్యను మార్చడానికి &/ వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్ హక్కును కలిగి ఉంది.)

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు..

**ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి**

**పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన**

**ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం**

**15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా**

**సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.**

**248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే**

**పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు**

**వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**




**అమరావతి, జూన్ 4 (నినాదం):** ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలిని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్టులు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి పై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

## విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

**అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది**

**ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి**

**అమరావతి, జూన్ 4 (నినాదం):** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

**నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటి సిఎం**



**అమరావతి, జూన్ 4 (నినాదం):** యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు. జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేష్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లు-గా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.

## ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

**రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు**

**ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య**

**అమరావతి, జూన్ 4 (నినాదం) :** జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏడాదిగా వెన్నుపోటు నడుస్తోంది

**మాజీమంత్రి విడదల రజని విమర్శలు**

**గుంటూరు, జూన్ 4 (నినాదం) :** ఏడాది పాలనలో ఏమీ చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడుస్తోందని మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం ను వదిలి పెట్టమని, జనాలకు వైసీపీ పార్టీ అండగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చారని.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేయకుండా ప్రజల ను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కిందని మాజీ మంత్రి విడదల రజిని పేరొన్నారు. వెన్నుపోటుదినం కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు విడదల రజిని మాట్లాడుతూ...' వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల ను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వృద్ధులు, వితంతువులకు గ్రామాల్లో ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారు.

## ఎపిలో రెడ్‌బుక్ రాజ్యాంగం

**ఏడాదిలో ఒక్క హామీ అమలు ఏదీ**

**సపర్ సిక్స్‌లు కాదు..సూపర్ స్కామ్‌లు**

**మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపాటు**

**తిరుపతి, జూన్ 4 (నినాదం) :** కూటమి ప్రభుత్వం అధికర్మలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా.. ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా? అని ప్రశ్నించారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పక్కనపెట్టి.. సూపర్ స్కామ్‌లు చేస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారన్నారు. చంద్రబాబు వచ్చాక టీడీపీ నేతలకు పదవులు వచ్చాయని, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారని రోజా ఎద్దేవా చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పార్టీ నేతలు 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నగరిలో నిర్వహించిన వెన్నుపోటు దినంలో ఆర్కే రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'సంవత్సరం అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా?. సూపర్ సిక్స్ పక్కనపెట్టి సూపర్ స్కామ్‌లు చేస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో కూటమి నేతలు రెచ్చిపోతున్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మా నేతలపై కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టము. ఫ్యాకేజ్ ఇస్తే పిఠాపురంలో యువతిపై రేప్ జరిగినా పవన్ కల్యాణ్ గారికి అవసరం లేదు. ప్రజలను ఎదురుగా నిలుచుని చంద్రబాబు వెన్నుపోటు పొడిస్తే.. సైడ్ నుండి వెన్నుపోటు పొడిచిన కన్నింగ్ కట్టప్పలు లోకేష్, పవన్. ప్రజలను కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది' అని మండిపడ్డారు. ఎన్నికల



ముందు టీడీపీ నేతలు వచ్చేది బాబే, జాబు ఇచ్చేది బాబే అన్నారు. చంద్రబాబు వచ్చాక టీడీపీ నేతలకు పదవులు వచ్చాయి, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారు. సూపర్ సిక్స్ ఒక్క హామీ అమలు చేయలేదు. కూటమి నేతలు ఈవీఎంలను మ్యానేజ్ చేసి యాబై, అరవై వేల మెజారిటీ- తెచ్చుకున్నారు. అందరూ గాల్లో గెలిచిపోయిన గాలి గాళ్లే రాష్ట్రం మొత్తం ఉన్నారు. చంద్రబాబు అంటే వెన్నుపోటు, వెన్నుపోటు అంటే చంద్రబాబు. రాష్ట్రంలో ఉన్న అప్పులు మొత్తం తీర్చి ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ గారిది. విద్యా వ్యవస్థను నాశనం చేశారు. రైతుల ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని ఆర్కే రోజా చెప్పుకొచ్చారు.

## ప్రతిఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని


**యోగాసనాలను ప్రపంచమంతా అనుసరిస్తోంది**

**15వరోజు యోగాంధ్రలో కలెక్టర్ లక్ష్మీశ**



**విజయవాడ, జూన్ 4 (నినాదం):** భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యేఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

# ప్రజా విప్లవంలో కొట్టుకుపోయిన నియంత




**ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు**

**ఏడాది పాలనపై చంద్రబాబు ట్వీట్**

**అమరావతి, జూన్ 4 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజని అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా ఏడాది గడిచింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. జూన్ 4.. ప్రజా తీర్పు దినం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టు-కుపోయిన రోజు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు' అని ఏపీ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి.. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధి పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. జై ఆంధ్రప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్' అని సీఎం రాసుకొచ్చారు.

## పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా

# సన్నబియ్యం సరఫరా..

**నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ**

**మంత్రి పొంగులేటి వెల్లడి**

**ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**ఖమ్మం,జూన్ 4 (నినాదం న్యూస్):** పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించ నున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ.4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం రూ.8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశల వారీగా...

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**

**ఆర్థికంగా ఇబ్బందులున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు**

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి పొంగులేటి**





**ఖమ్మం, జూన్ 4 (నినాదం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. రూ. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు.

# దేశం అభివృద్ధిపథంలో నడుస్తోంది

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 4 (నినాదం న్యూస్) :** 11 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం "వికసిత్ భారత్ – అమృత కాలం" పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి – ఇవే మా లక్ష్యాలని తెలిపారు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని అన్నారు. ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూరు వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ పై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు మోదీని విశ్వసిస్తున్నారని తెలిపారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలని తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుందన్నారు. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పాలి, అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఇది ప్రతి కార్యకర్త బాధ్యతని అన్నారు. ఈ రోజు పార్టీ కోసం కష్టపడితే, రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముంటుందని తెలిపారు. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలన్నారు. ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలని, ఇది పార్టీని బలోపేతం చేయడమే కాదు, దేశాన్ని బలోపేతం చేయడమూ" అని అన్నారు. ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగోట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్,బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విత్తన ఉత్పత్తి కోసం నాణ్యమైన విత్తనాలను

# ప్రతి గ్రామానికి అందించాలి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు జూన్ 4 (నినాదం న్యూస్):** విత్తనోత్పత్తి కోసం నాణ్యమైన విత్తనాలను ప్రతి గ్రామానికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారు లను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం మణుగూరు రైతు వేదిక సభలో విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నకిలీ విత్తనాలకు స్వస్తి పలికి నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా అన్ని గ్రామాలలో ఉన్న రైతులకు సబ్సిడీ మీద సరఫరా చేయాలని అని పేర్కొన్నారు. జూన్ నెల ఆరంభం నుంచే రైతులను మోసం చేసేందుకు నకిలీ వ్యాపారులు రంగంలోకి దిగి విత్తనాలు సరఫరా చేయటంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. %ూజుూ% నాణ్యమైన విత్తనోత్పత్తి కోసం రాయితీపై వరిలో W GL – 44(సిద్ధి) రకం పంట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. పంటలకు మంచి దిగుబడి నిచ్చే విత్తనాలతో అధిక ఉత్పత్తి సాధించాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. వీటి నుంచి వచ్చిన విత్తనాలను రాబోవు సంవత్సరంలో ఆయా గ్రామాల్లో ఇదే విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అందించే రాయితీ విత్తనాలను సదినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలో చినరావి గూడెం మణుగూరు సమితి సింగారం అన్నవరం గ్రామాల రైతులు కు ఈ విత్తనాలను పంపిణీ చేశారు. పంటలపై చీడపీడల బారిన పడకుండా తగు రక్షణ చర్యలు తీసుకునేందుకు మందులను అధికంగా వాడకుండా, కంపోస్టు ఎరువులను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కంపోస్టు ఎరువుల ద్వారా పండించే పంటలకు అధిక ఉత్పత్తిని సాధించే గుణ లక్షణాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడైనట్లు ఆయన పేర్కొన్నారు. వేసిన పంటలను రైతులు ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ అధికారులు ఇచ్చిన సూచనలు సలహాలను పాటిస్తూ తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి ఏడాది రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన ప్రకారం పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని ఆయన పేర్కొన్నారు. పంట మార్పిడితో భూమిలో సాంద్రత పెరుగుతుందని తద్వారా పంటలను రక్షించుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి రాహుల్ రెడ్డి. మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు. మణుగూరు డిప్యూటీ తాసిల్దార్ రామారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపి ఆయా గ్రామాల రైతులు పాల్గొనగా. కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పేరు నాకు నవీను కాంగ్రెస్ నాయకులు తరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 4 (నినాదం న్యూస్) :** నగరంలోని వినాయక్ నగర్ లోని నాగార్జున మిల్క్ పార్లర్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. బుధవారం వినాయక్ నగర్ లోని మిల్క్ పార్లర్ ను ప్రారంభించి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు నాణ్యమైన, స్వచ్ఛమైన పాలు , పాల పదార్థాలను అందుబాటులో నాగార్జున మిల్క్ అందుబాటులో ఉంచాలన్నారు. పార్లర్ ద్వారా నిరుద్యో గులకు ఉపాధి అవకాశం కలిపించే విషయంలో నాగార్జున మిల్క్ డైరీ యాజమాన్యం ను అభినందించారు. అనంతరం నాగార్జున మిల్క్ డెయిరీ పుల్లూరి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో నాగార్జున డైరీ పాల ఉత్పత్తులు ,నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా నాగార్జున మిల్క్ డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని,వినియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లర్ యజమాని నవీన్, మార్కెటింగ్ విభాగం నిజామాబాద్ సేల్స్ ఇంచార్జి సుమన్ నేత, రాచకొండ అనిల్,నాగార్జున మిల్క్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# 33 కోట్లతో వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ

**పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె**

**భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సు**





**దమ్మపేట, జూన్ 4 (నినాదం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ప్రజలకు భూమి సంబంధిత హక్కులను పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. అందులో భాగంగా చంద్రుగొండ మండలంలోని సీతాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ప్రజలకు వివరించారు. భూభారతి చట్టం ద్వారా భూ నమోదును పూర్తిగా డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చేయడం రెవెన్యూ రికార్డుల పారదర్శకత భూ యజమానుల హక్కుల రక్షణ వంటి ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు. అలాగే ప్రజలు ఇప్పటివరకు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఈ సదస్సు ఉపయోగపడునుందని ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వెంగళరావు ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. సీతాయిగూడెం గ్రామంలో అతి పురాతనమైన వెంగళరావు ప్రాజెక్ట్ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా నిర్వీర్యమై సిదిలావస్థకు చేరింది రైతులకు జీవనాధారమైన ఈ ప్రాజెక్ట్ నేడు మరల పునర్వైభవాన్ని సంతరించుకోవడానికి దారి తీసిందని ప్రాజెక్ట్ పునరుద్ధరణను అత్యంత ప్రాముఖ్యంగా పరిగణించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రాజెక్ట్ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి మొత్తం రూ 33 కోట్ల నిధులు కేటాయించి ప్రాజెక్ట్‌లో అలుగు నిర్మాణం మైనర్ వర్కులు, ఇతర మరమ్మతులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

# ఈనెల 6న వైరాలో మదన్‌లాల్ సంతాప సభ



**వైరా జూన్ 4 (నినాదం న్యూస్) :** వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈనెల 6 శు క్రవారం నాడు వైరా రింగ్ రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు, బిఆర్ఎస్ శ్రేణులు మదన్ లాల్ అభిమానులు,ప్రతి ఒక్కరు ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు సంతాప ప్రారంభం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# చేపల వేట కోసం చెరువు నీటినే తొలగించారు



**వైరా జూన్ 4 (నినాదం న్యూస్) :** చేపల వేట కోసం నిండుకుండలా ఉన్న చెరువులో నీటిని తొలగించారు. చెరువులోని 3.5 అడుగుల నీటిని తూము ద్వారా నిరుపయోగంగా బయటికి వదిలేశారు. దీంతో ఆ చెరువు ఆయకట్టు పరిధిలో ఉన్న సుమారు 230 ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. పొలాలు పండించుకోవడానికి సాగునీటిని అందిస్తున్న చెరువులోని నీటిని వృథాగా బయటకు వదిలేందుకు గ్రామ అభివృద్ధి పేరుతో అక్రమంగా లక్ష రూపాయలు వసూలు చేయడం విశేషం. ఇది వైరా మండలంలోని సోమవారం గ్రామంలో ఉన్న నల్ల చెరువు దుస్థితి. ఈ నల్ల చెరువులో ఒక కాంట్రాక్టర్ గతంలో చేప పిల్లలను పోశారు. అయితే గత వారం రోజుల క్రితం ఆయన చెరువులో చేపల వేట మొదలుపెట్టారు. ఆ సమయంలో వర్షం రావటంతో చెరువు పుష్కలంగా నిండింది. ఈ చెరువులో నీటి మట్టం ఎత్తు 5 అడుగులుగా ఉంది. అయితే చేపల వేట కోసం కాంట్రాక్టర్ చెరువులో నీటిని తొలగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సోమవారం గ్రామంలోని కొంతమంది గ్రామస్తులు గ్రామ అభివృద్ధి పేరుతో చెరువులో నీటిని తొలగించేందుకు సదరు కాంట్రాక్టర్ నుంచి లక్ష రూపాయలు తీసుకున్నారని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీంతో సదరు కాంట్రాక్టర్ గత మూడు రోజులుగా చెరువులో సుమారు 3.5 అడుగుల లోతు నీటిని తూము ద్వారా బహిరంగంగా బయటకు పంపారు. అయితే ఒక చెరువులో నిల్వ ఉన్న నీటిని వృధాగా బయటికి పంపే అధికారం ఎవరికి ఉండదనే విషయాన్ని కూడా ఆ గ్రామస్తులు మరిచారు. ప్రస్తుత నల్ల చెరువులో 1.5 అడుగుల నీటిమట్టమే ఉంది. దీంతో బుధవారం ఈ చెరువులో చేపల కాంట్రాక్టర్ చేపల వేటను ప్రారంభించారు. అయితే నల్ల చెరువులో గత మూడు రోజులుగా తూము ద్వారా అక్రమంగా నీటిని బయటకు పంపిన విషయం తమకు తెలియదని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. కాసుల కోసం తల్లి లాంటి చెరువులోని నీటిని బయటికి పంపేందుకు గ్రామస్తులు కొంతమంది చేసిన దుశ్చర్యను పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. భవిష్యత్తులో వర్షాలు కురవకపోతే ఆయకట్టులోని 230 ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారనుంది. ఈ విషయమై వైరా ఐబీ డీఈ శ్రీనివాస్ ని వివరణ కోరగా సోమవారం నల్లచెరువులో సాగునీటిని నిరుపయోగంగా బయటకు తొలగించిన విషయం తన దృష్టికి రాలేదని స్పష్టం చేశారు. పూర్తి విచారణ నిర్వహించి చెరువు నుంచి సాగు నీటిని వృధాగా బయటకు పంపారనే విషయం నిర్ధారణ అయితే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. విషయం తెలిసి నేను అక్కడికి వెళ్ళగా సదరు చేపల కాంట్రాక్టర్ అక్కడినుండి పారిపోవడం జరిగినది. దానికి గాను నేను మా కాల్వ లస్కర్ ను పర్యవేక్షణలో పెట్టినానని డి ఈ వివరణ ఇవ్వడం జరిగినది.

## వాహనాలు తనిఖీలు చేసిన ఆర్టీఏ అధికారులు

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 4 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని ఖానాపూర్ చౌరస్తాలో ఆర్టీఏ అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. బుధవారం మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ వాహనాలు డిసిఎం, లారీలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు. వాహనానికి సంబంధించి సరైన డాకుమెంట్స్ లేని, ఫిట్ నెస్ లేని వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఎంవీఐ కిరణ్ కుమార్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నర్సంపేట, జూన్ 4(నినాదం):** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ విద్యాకమిటీ చైర్మన్ వేముపెల్లి కుమారస్వామి,వేముపెల్లి శివకృష్ణ,ముదిగొండ రాజు లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజలింగం దూదయ్య,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,పండుగ రాజు,చేలా గోల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నర్సంపేట, జూన్ 4(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డువాసి మండల యాదగిరి బుధవారం మరణించగా వారి మృతదేహానికి టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్రావు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 16వ వార్డు ఇన్చార్జ్ బాణాల శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, కొండేటి కిరణ్ గౌడ్, రచ్చ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సాయం చేద్దాం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండప్రతినిధి జూన్ 4 ( నినాదం న్యూస్):** మానసిక వికలత్వంతో బాధపడే చిన్నారులు, ఇతర నరాల వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తో కోరారు. బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు, హెచ్ ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్ లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్లు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాల (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు, మానసిక వికలత్వం కలిగిన వారు , నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ల తో పాటు, సిటీ స్కాన్, ఎంఆర్ స్కానింగ్ యంత్రాలు, అవసరమైన ఐ ఈ సి మెటీరియల్, అలాగే చికిత్సకు సంబంధించిన సహాయాన్ని చేయాలని కోరారు . దేవరకొండ, మిర్యాలగూడ లలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని , ఇక్కడి ప్రజలు వైద్యానికి అటవీ ప్రాంతం నుండి దేవరకొండ ,మిర్యాలగూడ, నల్గొండ లకు రావాల్సి వస్తున్నదని,లంబాడ ,చెంచు గూడెంలలో సహాయం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎంతోమంది యుక్తవయసు బాలికలు జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్నారని, రక్తహీనతను తగ్గించేందుకు వారిని చైతన్యవంతులను చేసే విషయంలో ఈ ఈ సి మెటీరియల్ అందిస్తే బాగుంటుందని చెప్పారు.ఇందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు స్పందిస్తూ దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు పంపితే తమకు సమర్పించాలని , గతంలో ఇతర జిల్లాలలో రక్తహీనతను తగ్గించేందుకు తాము కృషి చేశామని, బేస్ లైన్ సర్వే చేసి తర్వాత రిపోర్ట్ ను సమర్పిస్తామని తెలిపారు .ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఎర్రజెండా ద్వారానే సమ సమాజ వ్యవస్థ సాధ్యం

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**నల్లగొండ ప్రతినిధి జూన్ 4( నినాదం న్యూస్):** ఆర్థిక సమానత్వం కోసం ఒక మనిషి నీ ఇంకొక మనిషి దోపిడీ చేయని సమసమాజ స్థాపనకోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. బుధవారం యాద్గారపల్లి గ్రామం లో జరిగిన మిర్యాలగూడ మండల సిపిఐ 10వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెట్టుబడిదారుల దోపిడీదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్ళుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క లక్షణం అసమానతలను పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు పోవాలంటే, దోపిడీ పోవాలంటే అసమానతలు లేని, దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. అసమానతలు లేని సమ సమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని పేద బడుగు బలహీన వర్గాలు నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేద ప్రజల నిబద్ధ విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని , నిరంతర ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు. CPI జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి ఎండి సయీద్, దామరచర్ల మండల కార్యదర్శి డి లింగనాయక్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదయ్య,మలయ్య బిళ్ళ కనకయ్య, బంటు రాజేశ్వరి, రామలింగం, జి.యాదగిరి,పద్మ, శాంత,వేపపల్లి వెంకన్న, జి మల్లయ్య,ముత్తు, జగన్, పైదమ్మ ,రమేష్ , రాములు,మర్రమ్మ,అనిత, ఇద్దయ్య,%మ్మ% రాములు, లక్ష్మీ,దనమ్మ ,రేణుకలు తదితరులు పాల్గొన్నారు.ముందుగా పార్టీ జెండాను పల్లా దేవేందర్ రెడ్డి ఎగురవేశారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ మండలంలోని ఏనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రేషన్‌షాప్ తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. కాగా బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## రెవెన్యూ అధికారుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం



- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి జూన్ 4( నినాదం న్యూస్):** భూమి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్ లు, సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ,భాగ పంపిణీ ,తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించుకోవచ్చుని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే విషయాలను రెవిన్యూ అధికారులు ప్రత్యేకించి తహసీల్దార్ ముందుగానే ఆయా గ్రామాలలో టాం, టాం వేయించి ప్రజలందరికీ తెలియజేయాల్సిందిగా కోరారు . రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా, వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం, సమాధానాలను తెలియజేశారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్లు , సక్సేషన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి. సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్‌లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చుని ,చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చుని తెలిపారు. లావుణి పట్టా భూములు పట్టా చేయడం కుదరదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కొన్న వారికి రెగ్యులరైజేషన్ చేయడం జరగదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే రెవెన్యూ సదస్సులలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇనాం భూముల ఓ ఆర్ సి,డాక్యుమెంట్లు లేని భూములు తదితర భూముల గురించి తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంబంధించిన కాగితాలను కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని ,పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే లాభాలన్నింటినీ పొందవచ్చని, ప్రత్యేకించి రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు వంటివి తీసుకోవచ్చుని తెలిపారు.

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హాబీబ్ అలీ, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

- నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి
- కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు అమ్మడం, కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వాలని, బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకం తీసుకోవాలని ఆదేశించారు. బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638, ఎం టు యు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న వలన ఆ రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడాలన్నారు. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఎన్.రవీందర్ డిఎస్పీ, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోఫోర్స్ సిఐ రమేష్, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి
- ములుగు కలెక్టర్ దివాకర టీఎస్




**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ఈ విద్యా సంవత్సరం బడిబాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా విద్యాధికారి జి.పాణిని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం జూన్ 6 నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో షెడ్యూల్‌ను అనుసరించి రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమం విజయవంతం, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ సిబ్బందికి క్రింది సూచనలు చేశారు. జిల్లాస్థాయిలో, మండల, గ్రామస్థాయిలో అనుబంధ శాఖలలో ఉన్న అధికారులు సిబ్బందితో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి పాఠశాలకు సంబంధించిన విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను సంబంధిత శాఖల సహకారంతో అప్డేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా క్యాచ్ మెంట్ ఏరియా తమ హేబిటేషన్లో ఉన్న తమ పాఠశాలకు వచ్చే బడిఈడు పిల్లల వివరాలను సేకరించాలన్నారు. డ్రాప్ అవుట్స్, ఓఎస్‌సీ ఉన్నట్లయితే వారి వివరాలను కూడా సేకరించుకోవాలని, ఉల్లాస్ కార్యక్రమం అమలు, టాస్ లో భాగంగా బడిబాట నిర్వహణలో ఇంటింటి సర్వే చేస్తున్నప్పుడు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యుల వివరాలను కూడా సేకరించాలని, జిల్లా, మండల గ్రామస్థాయిలలో ఉల్లాస్ కమిటీలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. భవిష్యత్తులో నిరక్షరాస్యులు అయిన వయోజనులను అక్షరాస్యులుగా మార్చటలో ఈ కమిటీలు తమ పాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. బడిబాట నిర్వహించడానికి కావలసిన ఫ్లెక్స్ లు, కరపత్రములు, వాల్ పోస్టర్స్ , పోర్టబుల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, అలా ప్రతి పాఠశాల టార్గెట్ గ్రూపును ఐడెంటిఫై చేసుకొని, వారి గృహాలను, తల్లిదండ్రులను సందర్శించడానికి రోజువారి కార్యాచరణను తయారు చేసుకోవాలన్నారు. బడిబాటలో ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని, ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులందరితో కోఆర్డినేట్ చేసుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచేలా కృషి చేయాలని బడిబాటలో గ్రామంలోని యువకులు విద్యాభిమానులు స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు విద్యాభిమానులను కలుపుకొని పాఠశాలను బలోపేతం చేయాలని వారు కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు బడిబాటలో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యను పాఠశాల వారీగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి నివేదిక పంపించాలని అన్నారు.

## బాధిత కుటుంబానికి జనతా ట్రస్ట్ సాయం



**నర్సంపేట, జూన్ 4(నినాదం):** ఖానాపురం మండలం అశోక్ నగరం గ్రామంలో ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కుటుంబానికి అండగా నిలిచి , ఆ ఇంటి పై కప్పుకు సరిపడు రేకులు,ఆహార పదార్థాలు జనతా ట్రస్ట్ ఆర్థిక సహాయం సోమవారం అందించదడం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సార సరిత - సాంబయ్య గుడిసె ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వడం జరిగింది.ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమత లేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు డా.ఎం గోగుల రాణాప్రతాప్ రెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి జనతా ట్రస్ట్ మిత్ర బృందం తో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు,పర్దాలు,5 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దొడ్డ రవీందర్, రజిని కాంత్ మాధవ్, విజయ్, యశ్వంత్, రాజేష్, కిరణ్, రంజిత్, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాధారపు అశోక్ గారు,గోలి అరవింద్ గారు ,గూడూరు సందీప్ గారు,ఈసం లక్ష్మీనారాయణ గారు, అచ్చ దయాకర్ గారు,కొంకిస విఘ్నేష్ గారు,జూలూరి మనీష్ గారు,బానోత్ రమేష్ గారు,సామల ప్రవీణ్ గారు,అన్వేష్ గారు,కలీల్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**హుజూర్‌నగర్, జూన్ 04 (నినాదం న్యూస్):** గరిడేపల్లి మండల కేంద్రంలోని శీతల తండ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు వెంకటేశ్వర్లు నాయక్ కొబ్బరికాయ కొట్టి సోమ్లా తండాకు రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక గిరిజన తండా మారుమూల గ్రామం కావడంతో చాలా ఇబ్బందులకు గురయ్యారు రోడ్డు మంజూరు కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు చిన్న లచ్చిరాం. లస్కర్ కోటియ. పీకు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు మున్సిపల్ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జనగం సంపత్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్ ,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ , మైనారిటీ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా , యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వంశి క్రిష్ణ , బీసీ సెల్ అధికార ప్రతినిధి గండ్రత్ జయాకర్ , ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు , బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓం ప్రకాష్ , ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మాట్టేవాడ తిరుపతి , ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి ,బీసీ నాయకులు గందే మధు, గాజె రాజు,యూత్ నాయకులు గూడెపు రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

- జేఎంసీ పరిధిలో వందరోజుల అభివృద్ధి ప్రణాళిక
- జెఎంసి కమిషనర్ వసంత





**జవహర్‌నగర్, జూన్ 4 (నినాదం న్యూస్):** ఒక మార్పు జవహర్ నగర్ అభివృద్ధికి మూల మలుపు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో డ్రైనేజీ, వీధి కుక్కలను పట్టుకోవడం, జవహర్ నగర్ ప్రజలకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం మొదలగు పనులు చేయడం తదితర మెలుకువల గురించి కమిషనర్ వసంత మహిళా సంఘాలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టామని, కార్పొరేషన్ ముఖ్య విధులైన సానిటేషన్, వీధి దీపాలు తదితర పనులు వేగంగా జరుగుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సమ భావన సంఘాలు మహిళా సంఘాలు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

జవహర్ నగర్ లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని వీధి కుక్కల నివారణకు కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించి వాటిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతలు



**కుత్బుల్లాపూర్, జూన్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రోడా మేస్త్రి నగర్ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారు, శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి మందిరంలో జరుగుతున్న బోనాలు మహోత్సవంలో బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినేత, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, అంజి, మర స్వామి కుమార్, సురేష్, స్వామరాజ్, చిన్న స్వామి, నవీన్, ఆనంద్, మురుగేష్, వీరేశం, మున్నా పాల్గొన్నారు.

## ఐపీఎల్ మ్యాచ్ అత్యుత్సాహం

- పంజాబ్ టీమ్ ఓటమితో హెూటల్లో ఫర్నీచర్ ధ్వంసం
- ఆకతాయిలను తరిమికొట్టిన జీడిమెట్ల పోలీసులు



**కుత్బుల్లాపూర్, జూన్ 4 (నినాదం న్యూస్):** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి షాపూర్ నగర్ లో ఐపీఎల్ మ్యాచ్ ప్రేమికులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మంగళవారం రాత్రి జరిగిన ఐపీఎల్ మ్యాచ్ ఫైనల్ లో ఆర్ సి బి గెలుపుతో పలువురు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాము మద్దతు ప్రకటించిన పంజాబ్ టీం ఓటమి పాలవటంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పలువురు ఐపీఎల్ మ్యాచ్ ప్రేమికులు తమ అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి షాపూర్ నగర్ శుభం హెూటల్లో పలువురు యువకులు టేబుల్లు ధ్వంసం చేశారు. పంజాబ్ గ్రూప్ ఓడిపోయిందని తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ హెూటల్లోని సామాగ్రిని, టేబుళ్లను ధ్వంసం చేశారు. దీంతో సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆకతాయిలను తరిమికొట్టారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి



**కాప్రా, జూన్ 4( నినాదం న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ... బుధవారం గాంధీభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి పత్రాలు సమర్పించింది. గాంధీభవన్లో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను కలసి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల అంశం 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్స్ సౌకర్యం అమలు చేయాలని ఇందుకు ఒక కమిటీ వేస్తూ ఉద్యమకారునికి గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20 శాతం కోట, సంస్కృతి కళా ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలతో పాటు పదివేల కోట్ల బడ్జెట్ తో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, జగన్ యాదవ్, ఇందర్ కుమార్, శివకుమార్ నేత, గౌస్, రవీందర్, రవి, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరం

- నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్



**కోడంగల్, జూన్ 04 (నినాదం న్యూస్) :** కోడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాలలో కరాటే మాస్టర్ గంటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణను ప్రారంభించారు, ఈ సందర్భంగా నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని, కరాటే నేర్చుకుంటే ధైర్యంగా ఉండవచ్చని అన్నారు, ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయన్నారు, ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, కరాటే శారీరక దృఢత్వం తో పాటు మేధా శక్తి పెరుగుతుందన్నారు, అంతేకాకుండా మహిళలు, బాలికలు స్వేచ్ఛగా తిరిగేందుకు దోహదపడుతుందన్నారు, ప్రతి ఒక్కరూ పిల్లలకు రక్షణ కల్పించాలని సూచించారు, అమ్మాయిలంతా కరాటే నేర్చుకుని పోకిరిగల భరతం పట్టాలన్నారు, విద్యార్థులకు ఇలాంటి శిక్షణ చాల అవసరమన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ దేవేందర్ నగర్ లోని తమిళ్ బస్తిలోని శ్రీ మరియమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## మండల బిజెపి శాఖ ఎన్నికలు



**చింతపల్లి, జూన్ 4( నినాదం న్యూస్):** మండల బిజెపి శాఖ ఎన్నికల కమిటీని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ తో కలిసి బుధవారం ప్రకటించారు. మండల బిజెపి ఉపాధ్యక్షులుగా గొట్టి పర్వతాలు, కేతావత్ సతీష్ నాయక్, క్రాంతి రెడ్డి, కొడిదాల శీను, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులుగా మాదారం శ్రీరాములు,గుర్రం ధనలక్ష్మి, ముడిగ పార్వతమ్మ, నిమ్మ నరసింహ, కోశాధికారిగా పున్న లావణ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కమిటీతో పాటు 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు. మండల కమిటీ లో ఉన్న సభ్యులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- నిర్వహణ తీరును పరిశీలించిన మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జూన్04,(నినాదం న్యూస్):** రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం మేడ్చల్ మండలం సోమారం గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబంధిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కు చెందిన వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా 6.10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. బుధవారం బాధితులకు ఎమ్మెల్యే ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా..

- మల్కాజిగిరి ఎంపీగా ఏడాది పూర్తయిన సందర్భంగా ఈటెల రాజేందర్
- కంటోన్మెంట్‌లో ఘనంగా సన్మానం



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్04(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యునిగా గెలుపొంది సంవత్సరం అయిన సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో అభినందన సభ నిర్వహించారు. ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు ఈటల రాజేందర్ ను ఘనంగా సన్మానం ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్లో ఉండటం మీ అందరి అదృష్టం పచ్చటి వాతావరణం లో ఉంటున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పేదలకు తీసుకెళ్లి ఘట్కేసర్ లో డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే వారు ఎలా బ్రతకాలి, ఈ ప్రాంతంలో ఇళ్లల్లో పని చేసుకునే వారికి అక్కడ పని దొరుకుతుందా.. అందుకే ఏ ప్రాంతంలో ఉన్న వారికి అక్కడే డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని కోరుతున్నాను అని అన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కూడా లైట్ లేవు, డ్రైనేజ్ లేవు, మంచినీరు లేవు, సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తుర్కపల్లి పక్కన మురారి పల్లెలో పది వేల మందికి ఇల్లు కట్టించారు. చుక్కనీరు లేవు. బోర్లు పడటం లేదు, పక్కన బావులు లేవు, పైప్లైన్ ఇద్దామంటే ఫారెస్ట్ ల్యాండ్, నాలుగేళ్లయిన అక్కడ ఉండే పరిస్థితి లేదు. పదివేల మందికి నీళ్ల ట్యాంకర్లు ఎలా వస్తాయి ? అలా ఉంది ఈ పాలకుల ఆలోచన అని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందు ఉంటానని మీ అందరికీ మాట ఇస్తున్నాను. వర్షాకాలం వచ్చింది అయినా డ్రైనేజీలు ఇంకా క్లీన్ చేయలేదు. మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని మరోసారి గట్టిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. హైడ్రా మీద, మూసి ప్రక్షాళన మీద కొట్లాడింది మనమే.. ఎలా కూలుస్తారంటూ గల్లా పట్టి అడిగినం ఖబర్దార్ అని చెప్పింది మనమేనని చెప్పారు. ఇచ్చిన హామీలు దేవుడెరుగు ఉన్న ఇల్లు కూలగొట్టి.. ఉపాధి పోయేలా చేస్తున్న ఈ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేద్దాం. పేదలకు కంటికి రెప్పలాగా ఎల్లవేళలా కాపాడుతానని ఆనాడు ఏ మాటయితే ఇచ్చానో అలానే ఉన్నానని ముందు కూడా ఉంటానని మీ కుటుంబ సభ్యులు లాగా ఉంటానని హామీ ఇస్తున్నానని ఈటెల ఈ సందర్భంగా అన్నారు.

## ఖర్చుని తగ్గించి.. లాభం పెంచే మార్గం

- శాస్త్రీయ వ్యవసాయ పద్ధతిపై అన్నదాతలకు అవగాహన సదస్సు



**పటాన్‌చెరు, జూన్ 4 (నినాదం న్యూస్):** రైతే రాజు అన్న నినాదంతో అన్నదాతలకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే విధంగా పలు అంశాలపై అవగాహన తీసుకురావడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి బుధవారం గుమ్మడిదల మండల పరిధిలోగల మాంబపూర్ గ్రామంలోనందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.కె.సుమాలిని రైతులకు సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.వరి పంట సాగులో తీసుకోవలసిన మెలకువలు,తక్కువ యూరియా వాడటం వలన కలిగే లాభాల గురించి వివరించారు.తదుపరి విత్తన కొనుగోలులో చేపట్టాల్సిన జాగ్రత్తలు,సేంద్రీయ ఎరువుల వాడకం,మరియు భూసార పరీక్షల ఉపయోగం వంటి అంశాలను రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టఎరువుల పంటలైన జనుము,జీలుగ ఆవశ్యకతను మరియు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకుని ఫార్మర్ ఐ.డి పొందాలని సూచించారు.రైతులకు ఆయిల్ పామ్ పంట యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వం అందించే సబ్సిడి వివరాలు,మరియు డ్రిప్ ఇరిగేషన్ గురించి ఉద్యానవన అధికారి జి. అనూష రైతులకు తెలిపారు. పశువులలో వచ్చే వ్యాధులు గురించి,భీమా నిమిత్తం చెవి పోగు టాగింగ్ ప్రతి పశువుకు చేయించాలని,పశువులకు సంబంధించిన యజమాని ధృవీకరణ గురించి పశువుల డాక్టర్ వి.స్రవంతి వివరించారు. తదుపరి రైతులు తాము ఎదురుకుంటున్న సమస్యలను నేరుగా శాస్త్రవేత్తల ముందు ఉంచి సమాధానాల పొందగలిగారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి.నికిత, రైతులు,వ్యవసాయ విద్యార్థులు ఎమ్.మహేష్,ఎ. కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పునరుద్ఘాటించారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ కి చెందిన లికియా బేగంకి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.32,000 ఆర్థిక సహాయాన్ని బుధవారం పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయాన్ని అందిస్తుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టిలోని అన్ని సంపదలకన్నా ఆరోగ్యంగా జీవించడమే అసలైన సంపద

- జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** సృష్టిలోని అన్ని సంపదలకన్నా ఆరోగ్యంగా జీవించడమే అసలైన సంపద అని, ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా ఆరోగ్యం ఉన్నతంగా లేనప్పుడు ఆ సంపద ఉన్నా లేనట్లేనని, మానవుని ఆరోగ్యం కీలకమైనదిగా గుర్తించబడిన చోట ప్రజలు దీర్ఘకాలం జీవిస్తారని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలని, పార్కులు అభివృద్ధి చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఒక్క ప్రణాళిక లేకుండా ప్రజలకు ఉపయోగం లేని చెట్లను నాటిందన్నారు. పలు సమస్యలపై మేయర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి ద్వారా అధికారులను ప్రశ్నిస్తూ ఆయన ప్రసంగించారు. ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడిన, నేడు ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్న నాయకుడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేడు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితం దూరం అయిందని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణము అందించేందుకు మనమందరం కృషి చేయాలని అన్నారు.

## ఐ అండ్ బీ జాయింట్ సెక్రటరీకి ఘన స్వాగతం



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు వచ్చిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్‌లో జాయింట్ సెక్రటరీ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై.), జల్ జీవన్ మిషన్ (జే.జే.ఎం.) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటనకు వచ్చారని తెలిపారు. జిల్లాలో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం జిల్లా ఐఈసీ కన్సల్టెంట్ ఐహెచ్‌హెచ్ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం, ఆయిల్ పామ్, మిరప ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యానవ శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సూర్యాపేట ప్రతినిధి జూన్ 4( నినాదం న్యూస్)** ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తో కలిసి బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో 15 లక్షల రూపాయల విలువ గల 38 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందజేస్తున్న నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## తుమ్మనపల్లిలో దశాబ్దాల కలను నెరవేర్చిన ప్రణవ్

- స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో శ్రీకారం
- గ్రామస్థుల నుంచి అభినందనలు



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తుమ్మనపల్లి గ్రామ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారు. గ్రామంలో చాలా కాలంగా స్మశాన వాటిక లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రణవ్ బాబు స్వయంగా రంగంలోకి దిగారు. తాజాగా గ్రామస్థులు అందించిన వినతిపత్రం ఆధారంగా తుమ్మనపల్లికి వచ్చిన ప్రణవ్ బాబు స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, ఆలస్యం లేకుండా స్మశాన వాటిక నిర్మాణానికి స్వంత ఖర్చుతో పనులకు శ్రీకారం చుట్టారు. ప్రణవ్ బాబు తీసుకున్న ఈ సమర్థ నిర్ణయానికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదు. కానీ ప్రణవ్ బాబు మాట ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించడం చూసి గౌరవంగా అనిపిస్తోంది. ఇలాంటి నాయకుడు మాకు ఇప్పటివరకు కనిపించలేదు అంటూ వారు ప్రశంసలు కురిపించారు. గ్రామ అభివృద్ధికి ప్రణవ్ బాబు చేసిన ఈ కృషి స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ప్రజల మద్దతుతో ముందుకెళ్తున్న యువనేతగా ప్రణవ్ బాబు మరోసారి నిరూపించుకున్నారు.

## త్వరగా గ్రామ, మండల కమిటీలను పూర్తి చేయాలి

- టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు



**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** బుధవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు పాల్గొని వీలైనంత త్వరగా గ్రామ,వార్డు, మండల కమిటీలను పూర్తి చేసి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ పైడి గోపాల్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్, వేములవాడ పార్టీ నాయకులు నజీర్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఆడ హాక్ కమిటీ సభ్యులు జనగాం నర్సింగరావు స్థానిక పార్లమెంట్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలనలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

- జగ్గయ్య పల్లెలో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల పంపిణీ
- అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరుశురామారావు, నాయినేని రాజేశ్వరరావు



**జమ్మికుంట, జూన్4 (నినాదం న్యూస్) :** గత పది సంవత్సరాలుగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని దశాబ్ద కాలంగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు ప్రజా పాలనలో వారి కల ను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశురామారావు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జగ్గయ్యపల్లి గ్రామంలో అర్హులైన 9 మంది లబ్ధిదారులకు మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా అధైర్య పడవద్దని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని రాబోయే రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జగ్గయ్యపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ శైలజా దేవి గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి ప్రదీప్ నాయకులు బాబురావు రవీందర్ ఆదిత్య అజయ్ అరవింద్ రాజు సాయి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ



**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు సుడా స్టాఫ్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాయామ, విద్య, ఉపాధ్యాయ ప్రతినిధులు, అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ట సంతోష్ తదితరులు నాయకులు సుడా స్టాఫ్ వేడుకలు ఘనంగా జరిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ మేనకోడలు వివాహం బుధవారం జమ్మికుంట పట్టణంలోని శంకర నందన్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కొల్లూరు కిరణ్ మేనకోడలు అక్షయ శ్రీనివాసుల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబుకు ఘన స్వాగతం పలికిన స్థానిక కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీ పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యా.

## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం లో వ్యవసాయం చేస్తున్న వారిలో 36 శాతం కౌలు రైతులే ఉన్నారని, వీరికి సరియైన గుర్తుంపు లేక ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారం అందక, అప్పుల బాదతో కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని కాబట్టి కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వము ఆదుకోవాలని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కొండారడ్డి అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో కౌలు రైతుల గురించి సర్వే నిర్వహించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2011 సంవత్సరం లో కౌలు రైతుల అదీకృత సాగుదారుల చట్టం తెచ్చి, కౌలు రైతుల గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఆ చట్టం అమలు చేయకపోవడం వలన కౌలు రైతు గుర్తింపునకు నోచుకోవడం లేదన్నారు. పంటను అమ్మడంలో ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన వాపోయారు. ఈ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న కౌలు రైతులకు ఎలా అందిస్తున్నారని, వారికి బోనస్ వస్తుందా లేదా , అడుగగా భూమికి కౌలు ధరలు ఈ బోనస్ వచ్చిన నుండి భూముల కౌలు రేటు పెరిగాయనే విషయం ఈ సర్వే చేయడం తెలిసిందన్నారు. ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త వంగ రామకృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సభ్యులు రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య, సాకర్ వెంకటేష్, ముక్క శశికుమార్, కొమ్మరాజుల అనూష , కొలుగురి స్వర్ణలత, కాయిత అన్నపూర్ణ, హైదరాబాద్ సెంట్రల్ విద్యార్థిని శ్రీ హిత, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాపై ఎగిరేది బీఆర్ఎస్ జెండాయే

- డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదు అని తెల్చి చెప్పిన
- బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్




**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదు అని తెల్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మీ సేవా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారు. ఇందుకోసం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారు. దీని వెనుక ఎవరున్నారో అధికారులు చెప్పాలన్నారు. డివిజన్ లలో లేని ఓట్లను కలిపి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. సాంకేతికత ఎంత పెరిగినా బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదు,దీని పై కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉందని టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోంది అధికారులు తయారుచేసిన తప్పుడు ముసాయిదా జాబితా పై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం లేదన్నారు. ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది వంద ఫీట్ల రోడ్డు 60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్ లను విభజించాలి. కానీ ఎక్కడా ఫాలో అయినట్టు కనిపించడం లేదు కాంగ్రెస్ బిజెపిలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందిందని 2020 మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి 13 గెలిస్తే, కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైంది ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా బిజెపి సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బల్దియాపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానే 45 పైగా సీట్లను గెలుచుకుంటాం కాంగ్రెస్ దళితులను చిన్న చూపు చూస్తుంది. ఈ ప్రెస్ మీట్ లో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, సుధాగోని మాధవి కృష్ణ, ఏదుల రాజశేఖర్ గారు నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, సదానంద చారి గారు బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ల అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ గారు ఆరె రవి గౌడ్ కొత్త అనిల్, జెల్లోజి శ్రీనివాస్ కర్రె అనిల్, దుద్దేల ప్రశాంత్ ఈసారి జశ్వంత్ గారు గూడెల్లి రాజకుమార్ జగన్ ఇర్ఫాన్, మేచినేని పవన్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ మాజీ సర్పంచులు ఊరడి మల్లారెడ్డి సంపత్ రావు సత్తినేని శ్రీనివాస్ ఒడ్నాల రాజుగారు నాగుల కిరణ్ అను మండ్ల ఉమా శంకర్ గారు మాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు

- సదస్సును సద్వినియోగం చేసుకొని సమస్యను పరిష్కరించుకోండి
- జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని జమ్మికుంట మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఈ సదస్సును రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకొని సమస్యను పరిష్కరించుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి సూచించారు. జూన్ 3 నుండి మొదలైన భూ భారతి రెవెన్యూ సదస్సులు ఈ నెల 20 వరకు నిర్వహి స్తామని అందులో భాగంగా బుధవారం తనుగుల గ్రామంలో రెవెన్యూ సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తనుగుల గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు గ్రామ ప్రజల నుండి 100 దరఖాస్తులు వచ్చాయని వాటిని తక్షణమే పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు మండల తహసిల్దార్ కార్యాలయ పరిధిలో పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఇక్కడ పరిష్కారం కాని సమస్యలను ఆర్డిఓ కలెక్టర్ కార్యాలయాలకు పంపించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సమస్య ఏదైనా పరిష్కరించడానికి మా రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని మీ సమస్యను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతా మని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది తిరుపతి సర్వేయర్ మనోజ్ గ్రామ కార్యదర్శి ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## ఆహారంలో చనిపోయిన ఈగలు!

- పూరి కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం
- కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ




**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** కరీంన గర్ లోని బస్టాండ్ సమీపంలోని ప్రముఖ మయూరా హోటల్‌లోని ఉదయం టిఫిన్ చేసేందుకు ఏసీ సెక్షన్ లోకి వెళ్లిన స్థానిక భగత్ నగర్ కి చెందిన భాస్కర్ శ్రీను అనే వ్యక్తులు పూరీ ఆర్డర్ ఇవ్వగా పూరి కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం ఇవ్వడంతో కస్టమర్లు కంగుతిన్నారు. ఇదేం టని సిబ్బందిని అడిగితే ఈగ కదా అంటూ నిర్లక్ష్యపు సమా ధానం ఇచ్చిన హోటల్ సిబ్బంది. దీనితో కూరలో ఈగ వచ్చిన విషయాన్ని మున్సిపల్ అధికారి జక్కుల సువార్త దృష్టికి కస్టమర్లు తీసుకొని వచ్చారు. ఆమె సూచనతో ఈగ వచ్చిన అంశం పేపర్లో వేయించండని ఆమె సలహా ఇచ్చారు. కరీంనగర్ మున్సి పల్ అసిస్టెంట్ కమిషనర్ సువార్త. ఇదే అంశంపై మున్సి పాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఉదయం 11.30 గంటలు అయినా ఆఫీస్‌కు పత్తాలేని బల్దియా సి బ్బంది ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న హోటల్స్ పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేశారు. హోటల్‌పై చర్యలు తీసుకొవాలని కోరారు.

## మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్

- ఇంటి నంబర్లు , హద్దులపై స్పష్టత ఇవ్వాలి
- బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, జూన్ 4(నినాదం న్యూస్) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేష న్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొం దించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నా యని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతి పదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉంద న్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసా యిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయప డ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్య ల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపె ట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలం దరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## నేటి నుండి కాజీపేట మీదుగా నడిచే పలు రైళ్లు రద్దు

- ప్రయాణికులకు తప్పని తిప్పలు




**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వద్ద జరుగుతున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు సికిం ద్రాబాదు కాజీపేట బల్లార్ష మార్గంలో పలు రైళ్ల రద్దు, కొన్నింటిని పాక్షికంగా రద్దు, మరికొన్నింటిని దారి మళ్లించి నడపనున్నారు. కాజీపేట-సిర్పూర్ టౌన్ (17003/04) రామగిరి మెమూ, కాజీపేట బల్లార్ష ఎక్స్ ప్రెస్ (17035/36), సికింద్రాబాదు కాగజ్నగర్ (12757/58) ఎక్స్ ప్రెస్ లను ఈ నెల 20వ తేదీ వరకు రైల్వే అధికారులు రద్దు చేశారు. నాగపూర్-సికింద్రాబాద్ (20101/02) వందేభారత్ రైలును ఈ నెల 19, 20వ తేదీల్లో, గోరఖ్పూర్-యశ్వంత్ పూర్(22533/34) ఎక్స్ ప్రెస్ ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు, పాట్నా ఎక్స్ ప్రెస్ (07255/56)ను 18వ తేదీన, ముజఫర్పూర్ 19న, దానాపూర్ 19న, సుబేదార్ గంజ్ 21, రాక్సల్ ఎక్స్ ప్రెస్ను 16వ తేదీలో రద్దు చేశారు. యశ్వంత్పూర్, గోరఖ్పూర్ ఎక్స్‌ప్రెస్లను కాచిగూడ, నిజామాబాదు మీదుగా దారి మళ్లించారు. ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భద్రాచలం రోడ్-బల్లార్షాల మధ్య నడిచే సింగరేణి రైలు (17033/17034) కాజీపేట వరకు, సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్నగర్ (17234/33) భాగ్యన గర్ ఎక్స్ప్రెస్, హైదరాబాద్- సిర్పూర్ కాగజ్ నగర్ ఇంటర్సిటీ (17011/12) మంచిర్యాల వరకు మాత్రమే నడుస్తుందని తెలిపారు.

**రైళ్ల రద్దుతో ప్రయాణికుల అవస్థలు..**

అభివృద్ధి పనుల పేరుతో రైల్వే శాఖ అధికారులు తరచూ రైళ్లను రద్దు చేస్తూ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకరోజు రెండు రోజులు కాకుండా వరుసగా పది రోజులు 15 రోజులు రైళ్లను రద్దు చేయడంతో సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వేసవి సెలవులు ఈనెల 12తో ముగుస్తుండగా హైదరాబాద్ విజయవాడ వరంగల్ లాంటి ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులు తమ లగేజీలు తీసుకొని వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులు అవసరమైనప్పటికీ తరచూ ఇలా రైళ్లను రద్దు చేయడం సరికాదని ని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుకుంటున్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు

- నెరవేరుతున్న పేదల సొంతింటి కల
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన ప్రణవ్





**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని దశాబ్ద కాలంగా పేద ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని చల్లూరు, నరసింహుల పల్లె గ్రామాలలో అర్హులైన 54 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను స్థానిక నేతలతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వ హయాంలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా ఇల్లులేని ఎంతోమంది నిరుపేదలు నిలువ నీడ కోసం గత ప్రభుత్వం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన వారికి న్యాయం జరగలేదని ప్రజాపాలనలో అర్హులైన లబ్ధిదారులకు మొదటి విడతలు ఇందిరమ్మ ఇండ్లను అందించి వారి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతలో వచ్చినవారు సక్రమంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని అర్హులైన మరి కొంతమందికి తర్వాత విడత లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సంబంధించిన స్థలంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ జిల్లా నాయకులు సాయిని రవి తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ కడుపుతో
# ఈ నీళ్లు తాగండి..



**కొత్తిమీర ఆకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్ వంటి చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి.ప్రతి రోజు ఉదయం కొత్తిమీర నీటిని తాగడం వల్ల మన శరీరంలోని క్లోమ గ్రంథులు సరిగ్గా పనిచేయడం మొదలవుతుంది.**

కొత్తిమీరను తక్కువ మంటపై నీటిలో మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపడంలో ఇది బాగా సహాయపడుతుంది. దీని వల్ల కిడ్నీలు బాగా పనిచేస్తాయి. విష పదార్థాలు తొందరగా బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతాయి.కొత్తిమీరకు సహజంగా మూత్రాన్ని ఎక్కువ చేసే గుణం ఉంటుంది. శరీరంలో నీరు నిలిచిపోవడం లేదా వాపులు ఉన్నవారికి కొత్తిమీర నీరు చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా కిడ్నీలపై పడే ఒత్తిడిని తగ్గించే శక్తి ఈ ఆకులలో ఉంటుంది.కొంతమందికి కిడ్నీల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి సమస్యలను ముందుగానే రాకుండా చూసుకోవాలంటే కొత్తిమీర నీటిని తరచూ తాగడం మంచిదని నిపుణులు అంటున్నారు. దీనిలోని సహజ గుణాలు మూత్రనాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి.
ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. మూత్రం ద్వారా అనవసరమైన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా శరీరం శుభ్రంగా ఉండి, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది.
పొద్దున్నే నిద్ర లేవగానే కొత్తిమీరతో చేసిన ఈ గోరువెచ్చని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పూర్తిగా సహజమైన పద్ధతిలో పనిచేస్తుంది. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తాగడం మొదలుపెట్టే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ఉత్తమం.

# ఈ ఆకులు ఆరోగ్యానికి మస్తు మేలు చేస్తాయి..!
## ఇంతకీ వంటలో వాడుతున్నారా.. లేదా..?



కరివేపాకులో విటమిన్ A, విటమిన్ C, ఐరన్, కాల్షియం వంటి చాలా రకాల పోషకాలు ఉంటాయి. ఇవి మన ఒంట్లో రోగాలను తట్టుకునే శక్తిని పెంచుతాయి. ముఖ్యంగా విటమిన్ C ఒంట్లో చెడు పదార్థాల ప్రభావాన్ని తగ్గించి..మన రక్షణ వ్యవస్థను బలంగా చేస్తుంది. విటమిన్ A కళ్ళ చూపును బాగా మెరుగుపరుస్తుంది.
రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ లో ఉంచడంలో కరివేపాకు చాలా బాగా పని చేస్తుంది. దీనిలో ఉండే షుగర్ తగ్గించే గుణాలు రక్తంలో గ్లూకోజ్ ను అదుపులో ఉంచుతాయి. అందుకే షుగర్ ఉన్నవాళ్ళు రోజూ కొద్దిగా కరివేపాకు తింటే మంచి ఫలితం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సరిగ్గా పని చేసేలా కూడా చూస్తుంది.
జుట్టు సమస్యలకు కూడా కరివేపాకు మంచిది. జుట్టు తెల్లబడటం, వెంట్రుకలు ఊడిపోవడం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకు నూనెను జుట్టుకు రాసి తలస్నానం చేసే ముందు వాడితే తల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. జుట్టు మెరిసేలా, బలంగా ఉండటానికి ఇది సహాయపడుతుంది.
చర్మ సమస్యలపైనా కరివేపాకు పనిచేస్తుంది. కరివేపాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మొటిమలు, మచ్చలు తగ్గిపోయి చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది. అంతేకాకుండా ఇది చర్మంపై వచ్చే చిన్న చిన్న క్రిములను కూడా అదుపు చేస్తుంది.
జీర్ణక్రియ సరిగా లేని వాళ్ళకు కరివేపాకుతో చేసిన ఆహారం చాలా మంచిది. ఇది జీర్ణవ్యవస్థను బాగా పని చేసేలా చేసి మనం తిన్న ఆహారం సరిగ్గా అరిగేలా చూస్తుంది. మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను ఇది సమర్థవంతంగా తగ్గిస్తుంది. రోజూ కరివేపాకు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల కడుపు తేలికగా ఉంటుంది.
అయితే ఏ పదార్థాన్ని అయినా అతిగా తినకూడదు. అదే విధంగా కరివేపాకును కూడా కొద్దిగా తీసుకోవాలి. ఒకేరోజు ఎక్కువగా తింటే కొన్నిసార్లు కడుపునొప్పి లేదా మలబద్ధకం వంటి సమస్యలు రావచ్చు. అందుకే సరిపడా సరైన పద్ధతిలో తీసుకోవడం మంచిది. రోజూ వంటలో కరివేపాకును వాడితే.. మన శరీరానికి ఒక సహజమైన రక్షణ దొరుకుతుంది. ఇది మన ఆరోగ్యాన్ని బలంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# రోజంతా అలసటగా... అయితే ఇదే కారణమై ఉండొచ్చు..!

**మన శరీరంలో అవసరమైన పోషకాలు తక్కువగా ఉన్నప్పుడు కొన్ని స్పష్టమైన సంకేతాలు కనిపిస్తాయి. వాటిని గమనిస్తే సమస్యను తొందరగా గుర్తించి పరిష్కారం పొందవచ్చు. ఇప్పుడు అలాంటి కొన్ని ముఖ్యమైన సంకేతాల గురించి తెలుసుకుందాం. చేతుల్లో గానీ, కాళ్లలో గానీ గోళ్లు సులభంగా పగలిపోతూ ఉంటే ఇది ఐరన్, బయోటిన్, జింక్, విటమిన్ B, కాల్షియం తక్కువగా ఉన్న సూచన. గోళ్ల బలం పెరిగేందుకు ఈ పోషకాలు ఉన్న ఆహారం తినటం చాలా అవసరం. గోళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే సరిగ్గా పోషణ ఉండాలి.**



నరాలు బలహీనంగా అనిపిస్తే అది కూడా శరీరంలో కాల్షియం, జింక్, బయోటిన్ తక్కువగా ఉన్న లక్షణం. అలాంటి పరిస్థితిలో నరాలు బలంగా ఉండేందుకు ఈ పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. నరాల ఆరోగ్యానికి మంచి ఆహారం మద్దతు ఇస్తుంది.
జుట్టు మామూలు కన్నా ఎక్కువగా రాలుతూ ఉంటే ఐరన్, ప్రోటీన్, విటమిన్ B తక్కువగా ఉండే సూచన. దీన్ని పట్టించుకోకుండా వదిలేస్తే జుట్టు సమస్యలు పెరిగిపోతాయి. కాబట్టి ఈ పోషకాలు ఉండే ఆహారం రోజువారీగా తినాలి.
కంటి చూపు తగ్గిపోవడం, కళ్ళు ఎర్రగా మారడం వంటి సమస్యలు ఉంటే విటమిన్ A తక్కువగా ఉందని అర్థం. కళ్ల ఆరోగ్యం కోసం విటమిన్ A అవసరం. కాబట్టి దీనికి సంబంధించిన ఆహారాన్ని తీసుకోవడం ముఖ్యం.

రోజు పొడవునా అలసటగా అనిపించడం, శక్తిలేని ఫీలింగ్ వస్తే ఫోలేట్ లేదా విటమిన్ B12 తక్కువగా ఉన్న సూచన. ఇవి శరీరానికి తగిన శక్తిని ఇవ్వటంలో ముఖ్యమైనవి. కాబట్టి ఇవి ఉన్న ఆహారాలను డైట్ లో చేర్చుకోవాలి.

ఆందోళన, మూడ్ మార్పులు, ఒత్తిడి లాంటివి తరచూ ఎదురవుతుంటే ఒమేగా 3 లేదా విటమిన్ B6 తక్కువగా ఉండే అవకాశముంది. మనసు ప్రశాంతంగా ఉండేందుకు ఇవి సహాయం చేస్తాయి. కాబట్టి ఇవి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి.

చర్మం పొడిగా మారడం, పగుళ్లు రావడం, నల్లగా మారటం లాంటి ఇబ్బందులు వస్తే విటమిన్ C తక్కువగా ఉంది అనే సూచన. చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు విటమిన్ C అవసరం. దీనికి తగిన ఫలాలు, కూరగాయలు తినాలి.
తరచూ కండరాల నొప్పులతో బాధపడుతూ ఉంటే మెగ్నీషియం లేదా విటమిన్ D తక్కువగా ఉంది అనే సూచన. కండరాలు బలంగా ఉండేందుకు ఇవి అవసరం. కాబట్టి ఈ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నొప్పుల సమస్య తగ్గుతుంది.
శరీరంలో పోషకాలు తక్కువగా ఉన్నప్పుడు శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది. ఆ సంకేతాలను బట్టి తగిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ఇవి తేలికగా కనిపించే సమస్యలుగా అనిపించినా.. దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. కనుక శరీరాన్ని గమనిస్తూ అవసరమైన పోషకాలను అందించాలి.

## మీ శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తే
# అస్సలు లైట్ తీసుకోవద్దు..!

**కొందరికి నోటి లోపల గాయాలు ఏర్పడతాయి. ఇవి సాధారణంగా కనిపించవచ్చు కానీ ఎక్కువ రోజులు నయం కాకపోతే ఇది నోటి క్యాన్సర్ కు సంకేతంగా భావించాలి. గాయాలు నెమ్మదిగా పెద్దవిగా మారడం, నొప్పి లేకుండా ఉండటం వంటి లక్షణాలను తేలికగా తీసుకోకూడదు.అలాంటి పరిస్థితుల్లో వైద్యుడిని సంప్రదించడం అవసరం.**



శరీరంలో రక్తస్రావం అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ తరచూ స్పష్టమైన కారణం లేకుండా రక్తం రావడం అనేది ప్రమాద సంకేతం. దంతాల మధ్య నుంచి రక్తం రావడం, ముక్కు నుంచి తరచూ రక్తం కారడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి శరీరంలో ఏదో తేడా జరుగుతుందన్న సూచనగా పరిగణించాలి.

తరచూ దగ్గు వచ్చే వారిలో కొన్ని సందర్భాల్లో దగ్గుతో పాటు రక్తం కూడా రావచ్చు. ఇది ఊపిరితిత్తుల సమస్య కాదు కాబట్టి దీన్ని తేలికగా తీసుకోవద్దు. అలాగే మలంలో రక్తస్రావం పెద్దపేగు క్యాన్సర్ కు సంకేతంగా భావించవచ్చు. వీటిని గమనించి వెంటనే పరీక్షలు చేయించుకోవడం అవసరం.
శరీరంలో ఏదైనా భాగంలో వాపు ఎక్కువ కాలం పాటు ఉంటే అది సాధారణం కాదు. అలాంటి వాపులు నెమ్మదిగా గడ్డలాగా మారితే ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఇది క్యాన్సర్ తొలి దశలో కనిపించే లక్షణంగా పరిగణించవచ్చు. అలాంటి సందర్భాల్లో వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది.
కొంతమందికి మెడ భాగంలో వాపు కనిపిస్తుంది. ఇది నొప్పితో ఉండకపోయినా కూడా దీని వెనుక ఉన్న కారణం తెలుసుకోవాలి. ఇది మెడ క్యాన్సర్ లేదా నోటి క్యాన్సర్ సంకేతంగా ఉండే అవకాశం ఉంది. అలాంటి లక్షణాలను ఊహలతో ఊదరగొట్టకుండా వైద్య సలహా అవసరం.
ఈ రోజుల్లో చాలా మంది ఆడవాళ్లకు రొమ్ము క్యాన్సర్ వస్తుంది. ఇది తొందరగా పెరుగుతున్న సమస్య. రొమ్ములో వాపు వస్తే దాన్ని జాగ్రత్తగా చూడాలి. ఆ వాపు పెద్దగా అవుతుందా.. నొప్పి లేకపోయినా పెరుగుతుందా అని గమనించాలి. ఇలా ఉంటే అది రొమ్ము క్యాన్సర్ కు మొదటి గుర్తు కావొచ్చు.
మన శరీరంలో కనిపించే మార్పులు మన ఆరోగ్యాన్ని ముందుగానే హెచ్చరిస్తుంటాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం ద్వారా సమస్య పెరుగుతుంది. పై చెప్పిన లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## ఈ పండు అన్ని సమస్యలకు
# పరిష్కారం..!



**గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది.జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది.**

మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %జ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.
వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు.
చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.

## ఈ స్కూటర్లతో పర్యావరణ రక్షణతో పాటు
# డబ్బులు ఆదా.. ది బెస్ట్ స్కూటర్స్ ఇవే





ఏథర్ 450 ఎస్ ఈవీ స్కూటర్ రూ. 1,25,000 ధరలో అందుబాటులో ఉంటుంది. 2.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ 5.4 కేడబ్ల్యూ మోటార్‌కు శక్తినిస్తుంది. 115 కి.మీ పరిధితో వచ్చే ఈ స్కూటర్‌లో ఏడు 7 అంగుళాల డీప్ వ్యూ డిస్‌ప్లే, డిస్క్ బ్రేకులు వంటి ఫీచర్స్‌తో ఆకట్టుకుంటుంది. ఈ వెర్షన్ డీఎన్ఏకు కట్టుబడి ఉంటుంది. మూడేళ్లు లేదా 30,000 కి.మీ వారెంటీ ఈ ఈవీ స్కూటర్ ప్రత్యేకత.
ఓపీజీ మొబిలిటీ ఫెర్రాటో రిలీజ్ చేసిన ఫాస్ట్ ఎఫ్-4 ఈవీ స్కూటర్ రూ. 1,09,000కు అందుబాటులో ఉంటుంది. 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ, 2.5 కేడబ్ల్యూ మోటారుతో వచ్చే ఈ స్కూటర్ ఛార్జ్‌కు 160 కి.మీ వరకు మైలేజ్ ఇస్తుంది. ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 70 కి.మీగా ఉంటుంది. డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌తో వచ్చే ఈ స్కూటర్ మూడు 3 సంవత్సరాల లేదా 30,000 కి.మీ వారెంటీతో వస్తుంది.
ఓలా ఎస్1 ప్రో ఈవీ స్కూటర్ రూ. 1,35,000కు కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్‌పై 120 కిమీ గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. 195 కిమీ పరిధితో ఈ స్కూటర్ 6 కేడబ్ల్యూ మోటార్, 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే వాయిస్ కమాండ్‌లు, యూజర్ ప్రొఫైల్‌లు, ఓటీఏ అప్‌డేట్‌లు వంటి సాఫ్ట్‌వేర్ ఫీచర్‌లతో వచ్చే 7 అంగుళాల టచ్‌స్క్రీన్‌ను ఈ స్కూటర్ ప్రత్యేకత. మూడేళ్ల వారెంటీ లేదా 40,000 కిమీ వరకు వారెంటీ లభిస్తుంది.
ప్యూర్ ఈవీ ఎప్లుటో 7 జీ మ్యాక్స్ స్కూటర్‌ను రూ. 1,15,000కు కొనుగోలు చేయవచ్చు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ 2.2 కేడబ్ల్యూ మోటార్‌కు శక్తినిస్తుంది. అలాగే 201 కి.మీ రేంజ్‌తో వచ్చే ఈ స్కూటర్‌పై గంటకు 63 కి.మీ గరిష్ట వేగంతో దూసుకుపోవచ్చు. ఈ స్కూటర్ పట్టణ ప్రయాణికు లకు అనువుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.
విడా వీ2 ప్రో స్కూటర్‌ను రూ. 1,20,300కు కొనుగోలు చేయవచ్చు. 3.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ 6 కేడబ్ల్యూ మోటారుకు శక్తినిస్తుంది. ఈ స్కూటర్ 165 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ స్కూటర్‌పై గంటకు 90 కి.మీ గరిష్ట వేగంతో దూసుకుపోతుంది. 7 అంగుళాల టచ్‌స్క్రీన్, డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లతో వస్తుంది.

# చౌక.. చౌక.. గోల్డ్ కావాల్సినంత కొనొచ్చు!

**మన దేశంలో బంగారానికి ఉండే ప్రముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలంటే ఎంతో ఇష్టపడతారు. ఈ మధ్య కాలంలో బంగారం కేవలం అలంకరణ కోసం మాత్రమే కాదు..పెట్టుబడి మార్గంగా కూడా మధ్యతరగతి వర్గం చూస్తోంది. దీంతో బంగారాన్ని కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. కానీ, ధర చూస్తే మాత్రం ఖంగుతినే పరిస్థితి ఉంది. ఒక్క తులం బంగారం కొనాలన్నా.. వామ్మో అంటున్నారు. 10 గ్రాముల బంగారం దాదాపు లక్షకు చేరువైంది.**



బంగారం ధర చూసి బెంబేలెత్తి పోతున్న వారికి ఉపశమనం కలిగించే విషయం ఏంటంటే.. రానున్న కాలంలో బంగారం ధర దిగి వచ్చే అవకాశం ఉంది. బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, రాబోయే రెండు నెలల్లో డాలర్ పరంగా 12-15 శాతం తగ్గవచ్చని క్వాంట్ మ్యూచువల్ ఫండ్ అంచనా వేసింది. యూఎస్‌కు చెందిన మార్నింగ్‌స్టార్ కూడా కొన్ని సంవత్సరాలలో బంగారం ధర 38 శాతం తగ్గుతుందని పేర్కొంది. మంగళవారం రిటైల్ బంగారం ధర 10 గ్రాములకు రూ.96,960గా ఉంది. 3 శాతం జీఎస్టీతో కలిపి అది రూ.99,868 అయింది.
ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల బంగార ధర భారీగా పెరిగింది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో ప్రారంభమైన వాణిజ్య వివాదాల మధ్య పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా భావించారు. బంగారాన్ని ఎక్కువ నిల్వ చేసుకోవడం ప్రారంభించడంతో ధర ఇంత భారీగా పెరిగింది. అయితే "మే నెల మొదటి వారం రోజుల్లో, అక్షయ తృతీయ తర్వాత, ధరలు తగ్గడం ప్రారంభమైంది. మే 15న 10 గ్రాములకు రూ. 92,365కి చేరుకుంది.

నినాదం మార్కెట్

## వినియోగదారులకు షాక్.. ట్రాఫిక్‌లో చిక్కుకుంటే ప్రయాణీకులకు ఛార్జీల మోత..!



రైడ్-హెయిలింగ్ యాప్ Rapido వినియోగదారులకు షాక్ ఇచ్చింది. Rapidoకొత్త ఛార్జింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇది ప్రయాణీకులను దిగ్భ్రాంతికి గురిచేసింది.
ఇప్పుడు మీ రైడ్ సమయంలో భారీ ట్రాఫిక్ ఉండి ప్రయాణం ఆలస్యం అయితే, దాని ఖర్చును కూడా మీరే భరించాలి. 10 నిమిషాల కంటే ఎక్కువ ట్రాఫిక్ ఆలస్యం అయితే నిమిషానికి రూ.0.50 అదనపు ఛార్జీ వసూలు చేయనున్నారు. దీని గరిష్ట పరిమితి రూ.30గా నిర్ణయించింది.
ఈ నిర్ణయం పట్ల మహా నగరాల్లో రాపిడోపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. చాలా మంది వినియోగదారులు ఈ నియమాన్ని అన్యాయం, దోపిడీగా మండిపడుతున్నారు. ట్రాఫిక్ తమ నియంత్రణలో లేనప్పుడు, దానికి వారిపై ఎందుకు ఛార్జీలు విధిస్తున్నారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. తాము ఇప్పటికే రూ. 40 టిప్ ఇచ్చామని, కానీ ట్రాఫిక్ కారణంగా అదనంగా చెల్లించాల్సి వచ్చిందని వినియోగదారులు అంటున్నారు. ప్రయాణీకుల నియంత్రణకు మించిన దానికి వసూలు చేయడం తప్పు. ఇది పూర్తిగా దోపిడీలా కనిపిస్తోంది అని మండిపడుతున్నారు.ఇటీవల, రాపిడోలో టిప్పింగ్ గురించి కూడా దుమారం రేగుతోంది. ఎందుకంటే కంపెనీ రైడ్ బుక్ చేసుకునేటప్పుడు యాడ్ టిప్ ఆప్షన్ ఇవ్వడం ప్రారంభించింది. దీనికి సంబంధించి, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మే 21న CCPA (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) దర్యాప్తుకు ఆదేశించారు. దీని తర్వాత, రాపిడో, ఓలా, ఉబర్ మార్పులు చేశాయి. కానీ ఇప్పటికీ అలాగే ఉందని వినియోగదారులు అంటున్నారు. తాజా నిర్ణయంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇప్పుడు కస్టమర్ చేతుల్లో లేని పరిస్థితుల నుండి డబ్బు సంపాదిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ఇది నమ్మకాన్ని నాశనం చేసే విషయం. పారదర్శకతను కాపాడుకోవడానికి నియంత్రణ సంస్థలు ఇటువంటి సందర్భాల్లో జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.ప్రస్తుతం, CCPA ఈ మొత్తం విషయాన్ని సమీక్షిస్తోంది. కానీ ఇప్పటివరకు రాపిడో నుండి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. వినియోగదారుల ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నారు. రాపిడో ఈ చర్య కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే 100 రోజుల ప్రణాళిక

- **మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్,జూన్ 04(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించానికే వందరోజుల ప్రణాళిక ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పష్టం చేశారు. బుధవారం ఒక మార్పు అభివృద్ధి కి మలుపు, స్వచ్ఛత పై తొలి అడుగు అనే నినా దంతో సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డు పూసల సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలందరూ కాలనీల ను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటా రని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సి పల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువ లలో వేయవద్దని తెలిపారు. అనంతరం



మున్సి పల్ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలిం చారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పాటు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**మల్లాపూర్, జూన్ 04 (నినాదం న్యూస్):** భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది. భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రమేష్ అన్నారు. భూ సంబంధిత సమస్య లతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు గ్రామాల్లో నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా, తహసిల్దార్ రమేష్ రైతుల సమస్యలను అవగాహన కల్పించారు. రైతుల నుంచి అభ్యర్థన లను స్వీకరించారు. రైతుల నుంచి దరఖాస్తులను రెవెన్యూ అధికారు లు స్వీకరించారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం సుధాకర్, నిగ రవి, ఉత్కం హన్మంతు, నెవురి శ్రీధర్, అంతడుపుల నర్సయ్య పాల్గొన్నారు

## ఏసీబీ వలలో సర్వేయర్

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 4(నినాదం న్యూస్):** భూమి సర్వే చేయడానికి లంచం తీసుకుంటూ ఓ సర్వేయర్ ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ సంఘటన మంచిర్యాలలో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ ల్యాండ్ కు సంబంధించి సర్వే చేయడం కోసం




మంచిర్యాల మండల సర్వేయర్ మంజుల బాధితుడు నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేసింది. మంజుల అసిస్టెంట్ ఉదయ్ ద్వారా విడతలవారీగా ఫోన్ పే, నెట్ క్యాష్ ద్వారా రూ. 26,500 తీసుకొని ల్యాండ్ సర్వే చేయకుండా ఇబ్బందులు గురి చేసింది. దీంతో బాధితుడు మంచిర్యాల ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో మండల సర్వే మంజుల, ఆమె అసిస్టెంట్ ఉదయ్ నీ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. బాధితుడు అందించిన సమా చారంతో నగదు తీసుకున్నట్లు నిర్ధారణ జరిగిందని ఎసిబి అధికారి తెలిపారు. పూర్తి విచారం చేపట్టి కోర్టులో సదరు నిందితులను ప్రవేశపె డతామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల నుండి అధికారులు లంచాలు తీసుకున్నట్లయితే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలి




**చింతపల్లి, జూన్ 4( నినాదం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులను కల్పించాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శంషోద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు 12వ తేదిన పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని బుధవారం మండల విద్యాశాఖధికారి నీరుడు అంజయ్య కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్కూల్ దుస్తులు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ. జావిద్, సి హేచ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జంగయ్య ఆశయ సాధన కృషి చేయాలి

**- ఉజ్జిని యాదగిరిరావు**

**చింతపల్లి, జూన్ 4(నినాదం న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కొలుకులపల్లి జంగయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన జంగయ్య 9వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి జంగయ్య అని అన్నారు. ఎర్రజెండ నీడను 40 సంవత్సరాలపాటు అనేక ఉద్యమాలు నిర్వహించాడని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే ఉద్యమాలలో నేటి యువత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న మాల్ వెంకటేశ్వర్ నగర్ లో జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, కొలుపులపల్లి కొండల్, గుండ్లపల్లి రాములు, శంషాద్దీన్, జావీద్, అలీ, జలాల్, ప్రవీణ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



### లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా

# ఇనుముల సత్యనారాయణ నియామకం

**మంథని టౌన్ జూన్ 04 (నినాదం న్యూస్) :** మంథని పట్టణానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనా రాయణ జాతీయ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా నియమిస్తూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ కార్యదర్శి పొన్నం రవీందర్ బుధవారం నియామకం ఉత్తర్వులు అందించారు. హైదరాబాద్ లో జరిగిన ఈ



కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా తెలంగాణ రాష్టంలో సంస్థ కార్యక్రమాలను విస్తరించాలని, లీగల్ అవేర్నెస్, న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలు, లీగల్ సెమినార్లు, న్యాయ సలహా క్యాంపులు, సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాల వాజ్యాల దాఖలు, సంస్థ ఆధ్వర్యంలో అధికార, న్యాయ, ప్రభుత్వ సంస్థలకు వినతులు ఇవ్వడం, స్థానిక న్యాయవాదులను జిల్లా లీగల్ కమిటీల్లో నియామకం చేయాలని ఆ నియామకం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయవాది ఆలే నర్సింహా ను నియ మించారు. ఈ సందర్బంగా తమకు పదవీ ఇచ్చి ప్రోత్సాహం అందించిన లాయర్స్ ఇండియా ఆర్గనైజషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్ ను ఇనుముల సత్యనారాయణ శాలువాతో సన్మానించి సత్కరించారు.

# సుల్తానాబాద్‌కు చేరిన టీఎస్‌యూటీఎఫ్ ప్రచార జాత

- **మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య**

**సుల్తానాబాద్, జూన్4 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపునకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్ర చార జాత సుల్తానాబాద్ మండలానికి చేరుకోగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య జండా ఊపి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచి తంగా అందిస్తుందన్నారు. ఫీజుల భారం లేని ఆం గ్ల మాధ్యమం లో బోధన, డిజిటల్ క్లాసులు, ఉచి త ఆరోగ్య పరీక్షలు అత్యున్నత విద్యా అర్హత కలి గిన ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు కార్పొరేట్ ఉచ్చులో పడి నష్టపోవద్దని ఒత్తిడితో కూడిన విద్య వల్ల పిల్లల మానసిక ఎదుగుదలలో లోపాలు వస్తాయని పిల్లల భవిష్యత్తును ఆలోచిం చి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడి లోనే మీ పిల్లలను చదివించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో టీఎస్ యు టిఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కాంపల్లి లక్ష్మణ్, సంఘం సభ్యులు జె విష్ణు, టీ ప్రణయ్, జీ వెంకటేష్, రామ్మోహన్ ,జయ ప్రశాంత్, కెవిపిఎస్ కార్యదర్శి అశోక్, శ్రావణ్, ఉపాధ్యాయులు దర్శనాల రామచంద్రం తో పాటు పూర్వ విద్యార్థులు దినేష్, కార్తీక్, రమేష్ తదితరు లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



**మంచిర్యాల ప్రతినిధి, జూన్4 (నినాదం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశీల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణలతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్క రించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు

**మహేశ్వరం, జూన్ 4 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ముస్లిం సోదరులందరి కీ ముస్లిం నాయకులు ఫర్హాన్ ఖాన్ అడ్వాన్సుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, యువత సమాజ సేవలో ముందుండాలని అన్నారు. బుధవారం హైదరాబాద్ ఎంపీ ఎంఐఎం అధినేత అసవుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు చంద్రయాన్న గుట్ట చార్మినార్ నియోజకవర్గం నవాబ్ సకుంట డివిజన్ పరిధిలో ముస్లిం సోదరులు, నాయకులకు ఫరహాన్ ఖాన్ ముస్లిం సోదరులకు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వర్ఫ్ చట్టం సవరణలకు వ్యతిరేకమని పిలుపునిచ్చారు. సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. రానున్న దసరా, దీపావళి, రంజాన్, బక్రీద్, మీలాద్ అన్ మీ, గణేష్ ఈద్ - ఈ - మీలాద్ - అన్ - నబీ, బోనాలు దీపావళి పండుగ నేపథ్యంలో ఆత్మశాంతి (గంగ జమున) ప్రజలందరూ హిందూ, ముస్లిం ఏకతాటిపై రావాలని శాంతియుత వాతావరణంలో నిర్వహించు కోవాలన్నారు. స్నేహితులు బంధువులు మిత్రులు సభ్యుల సహకారం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజ సేవలో యువత సభ్యులు ముందుండాలన్నారు. యువత



అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రోజుల్లో మహానగరంలో 24 వర్కింగ్ అవర్స్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభిమానులు, పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఒకేరోజు మూడు పేదింటి వివాహాలకు ఆర్థిక సాయం అందించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

- **రెండు కుటుంబాలకు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.10000 ఆర్థిక సాయం**

**మహేశ్వరం జూన్ 4 (నినాదం న్యూస్) :** కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు పేదింటి వివాహాలకు వరంగా మారుతున్నాయి. బుధవారం ఒక్కరోజే మూడు వివాహాలకు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర మంగళసూత్రాలు ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. మంగళపల్లి వసంత నరసింహ దంపతుల కుమార్తె ప్రజ్ఞ వివాహానికి 21000 తో పాటు పట్టుచీరను కానుక అందించారు. అనంతరం కేశమౌని యాదమ్మ జంగయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. తదుపరి గుర్లకుంట గ్రామానికి చెందిన ఆంగోత్ నాన్కు రమేష్ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. దానికి తోడు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కేశమో కుటుంబానికి ఆముగోత్ కుటుంబానికి చేరు 5000 రూపాయల చొప్పున 10,000 ఆర్థిక సాయం



అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకుడు హన్మ నాయక్ ,డైరెక్టర్ నరేష్, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ వార్డ్ సభ్యులు మూడ అశోక్, రామచంద్రయ్య, మహేష్ నాయకులు అమృతం పాండు, మూడ బాలయ్య ,సురేష్, శ్రీను నాయక్ ,మోహన్, రవి, సిద్ది గారి వెంకటేష్, అంజి, శ్రీకాంత్, మూడ రవి ,రాఘవేందర్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన ఉచిత క్రీడా శిక్షణ శిబిరం

- **పెద్దపల్లి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్**



**సుల్తానాబాద్,జూన్ 4 (నినాదం న్యూస్):** ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు ముగిశాయని పెద్దప ల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అన్నారు. సుల్తానాబాద్ ప్ర భుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరం బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతా యి అన్నారు. విద్యార్థులను సెల్ ఫోన్ లకు అతు క్కు పోకుండా క్రీడలు దోహదపడతాయన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే ఉచిత వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి క్రీడలను వి ద్యార్థుల బంగారు భవిష్యతుకు పునాదులు వేయాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ శ్రవణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా చూస్తాం

**ఎల్కతుర్తి మే4(నినాదం న్యూస్) :** కేంద్ర మంత్రి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గారి నిధుల నుండి ఎల్కతుర్తి మండలములో పలు గ్రామాల్లో మంచినీటి కొరతా లేకుండా బోరు బావులువేసి ప్రజలను ఆదుకుంటామని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఎల్కతుర్తి మండలంలోని దామెర ఎల్కతుర్తి గోపాల్పూర్ గ్రామాల్లో నీటికొరత



ఉన్నందున అక్కడి బీజేపీ నాయకులు గ్రామలా సమస్యను తెలుపగా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి బోర్లను స్టార్ట్ చేయడం జరిగింది..గ్రామం లోని ప్రజల దాహమ్ తీర్చడానికి బోర్లు వేస్తున్నందుకు ప్రజలు సంతోషం వెక్తం చేశారు...

## భూ భారతితో తీరనున్న రైతు భూ సమస్యలు



**కోదాడ (రూరల్) :** రైతు ప్రయోజనాల కోసం భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు కోదాడ తాసిల్దార్ వాజిద్అలీ అన్నారు. బుధవారం కోదాడ మండలం రెడ్ల కుంటలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించి మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సులోఅందించాలన్నారు. అర్జీలను పరిశీలించి రైతులకు సత్వర న్యాయం చేస్తామన్నారు. మండలంలోని రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, తాజా మాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునుగుంట్ల శ్రీనివాసరావు, కనగాల నాగేశ్వరరావు, మల్లెల బ్రహ్మయ్య,మల్లెల పుల్లయ్య, రైతులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

**అనంతగిరి మండలం పాలవరం రెవెన్యూ పరిధిలో..** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ హిమబిందు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాలవరం రెవెన్యూ పరిధిలోని(,పాలవరం తండా రంగాయిగూడెం) గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించా రు. దీనిలో భాగంగా రైతుల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా తహశీల్దార్ హిమబిందు మాట్లాడుతూ రెవెన్యూ దరఖాస్తుల వివరాలను ద్వారా రైతులకు అందించనున్నట్లు బైనామా, పిఓపి, భూ సదస్సులో వచ్చిన భూ భారతి చట్టం కావాల్సిన సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట్ నగేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వయస్సు పెంచాలనుకోవడం సరికాదు

- **ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్**




**కొడంగల్ ,జూన్ 04 (నినాదం న్యూస్) :** పదవి విరమణ వయసును 61 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు ప్రభుత్వం పెంచాలని ఆలోచించడం సమంజసం కాదని ఎస్ టి యు టి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. ఎస్ టి యు టి ఎస్ రాష్ట్ర ద్వితీయ కార్యవర్గ సమావేశం సిద్దిపేటలో పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ వయస్సు పెంచడం వల్ల ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఎంతో మంది నిరుద్యోగ యువకులకు అన్యాయం జరుగుతుందన్నారు, జనవరి 2023 నుండి పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లలో సత్వరమే మూడు డీఏ లను ప్రకటించాలని , పెండింగ్ లో ఉన్న వివిద రకాల బిల్లులు సరెండర్ లీవ్ లు, టి ఎస్ జి ఎల్ ఐ, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ మరియు పదవి విరమణ అనంతరం అందవలసిన ఆర్థిక బిల్లులు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు, వెంటనే ఈ హెచ్ ఎస్ ద్వారా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, వర్క్ సర్దుబాటు ప్రక్రియ నిబందనలు సరికావని అవసరమైన అన్ని పాఠశాలల్లో ఖాళీలను సత్వరం విద్యా వాలంటీర్లతో భర్తీ చేయాలని డీఎస్సీ నియామకం ద్వారా పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి యండి షఫి. తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో
# రోగులకు సేవలందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి**

**హుజురాబాద్ ఆసుపత్రిలో 'ఆరోగ్య మహిళ' వెంటనే ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన**



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ఆప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఓపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

# సైదాపూర్ ఘటనపై సీపీ గౌస్ ఆలం చర్యలు

**ఇద్దరు కానిస్టేబుల్స్‌కు చార్జ్ మెమో**

**ఎస్సై భార్గవ్‌పై మల్టీజోన్ ఐజీపీకి నివేదిక**



**జమ్మికుంట, జూన్ 4 (నినాదం న్యూస్) :** గత నెల 08వ తేదీన సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా సంబంధిత పోలీస్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.గత నెల 08వ తేదీన సైదాపూర్ పోలీస్ స్టేషన్ ప్రొబెషనరీ ఎస్సై అగస్త్య భార్గవ్ కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్ రోజువారి విధుల్లో భాగంగా సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో హుస్నాబాద ్కు చెందిన బత్తుల మహేందర్ ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, మహేందర్ పోలీసులతో వాదనకు దిగి, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా, వాహనదారుడు బత్తుల మహేందర్ ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ గారికి ఫిర్యాదు చేశారు.

దీనిపై ఏసీపీ హుజురాబాద్‌ను పూర్తి స్థాయిలో పారదర్శకంగా, నిస్పక్షపాతంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఏసీపీ హుజురాబాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా, వాహన తనిఖీలు జరుగుతున్నప్పుడు వాహనదారుడు బత్తుల మహేందర్ తన వాహనాన్ని ఎందుకు ఆపారని ప్రశ్నిస్తూ, పోలీసులను దూషిస్తూ, విధులకు ఆటంకం కలిగించారని, ఈ క్రమంలో పోలీసులు వాహనదారుడికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుందని, పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు అవసరానికి మించి బలప్రయోగం చేసారని తేలిందన్నారు. అయితే, బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాధితుడికి న్యాయం చేసేందుకుగాను, ఆ రోజు విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు ఆకాష్ మరియు అజయ్‌లపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా వారికి ఛార్జ్ మెమో జారీ చేసి పోలీస్ స్టేషన్ విధులనుండి తప్పిస్తూ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఇక ట్రైనీ ఎస్సై అగస్త్య భార్గవ్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం మల్టీ జోన్ ఐజీపీ గారికి నివేదిక కూడా పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వార్తల్లో వస్తున్న కథనం పూర్తి అవాస్తవం అని కమిషనర్ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, తప్పు చేసిన వారికీ శిక్ష తప్పదని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పునరుద్ఘాటించారు.

**నినాదం ఎఫెక్ట్...**

## వే బ్రిడ్జిని పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి




వే బ్రిడ్జిని పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

**నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడి**

**మంగపేట, జూన్ 4 (నినాదం న్యూస్) :** చేతులెత్తేశారా... చేతులు కలిపారా, ప్రభుత్వ స్థలంలో వే బ్రిడ్జి నిర్మాణం, నిభందనలకు పాతర, పట్టించుకోని అధికారులు అంటూ బుధవారం నినాదం దిన పత్రికలో వచ్చిన కధనానికి మల్లూరు గ్రామ పంచాయతీ స్పందించారు. నినాదం కధనంతో మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డి. అజ్మత్ పాషా వే బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. ఇందుకు సంబందించి వివరాలు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపం లో నిభందనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ స్థలంలో రోడ్డు ప్రక్కనే కనీసం రోడ్డు మార్జిన్ కూడా వదిలిపెట్టకుండా ఏర్పాటు చేస్తున్న ఈ వే బ్రిడ్జి నిర్మాణం కోసం మల్లూరు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఈ విషయంపై నినాదం దిన పత్రికలో బుధవారం ప్రత్యేక కధనం వచ్చింది. దీంతో మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డి. అజ్మత్‌పాషా వే బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.డి. అజ్మత్‌పాషా మాట్లాడుతూ వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నవారు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, అనుమతులు వచ్చే వరకు వే బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్న వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులు
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం రెవెన్యూ సదస్సును సందర్శించిన సబ్ కలెక్టర్**

**తహసీల్దార్ రవి కుమార్**



**మల్హర్ జూన్ 04 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర మైన సబ్ కలెక్టర్ కాటారం మల్లారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును సందర్శించారు మల్లారం గ్రామం లో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సుకు మల్లారం గ్రామం నుంచి 72 దరఖాస్తులు, కాపురం నుంచి 210 దరఖాస్తులువచ్చినాయి అని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. అనంతరం తహసీల్దార్. మాట్లాడుచూ రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి. అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రైతుల సమస్యలు పరిష్కరిస్తారు అని తెలిపారు.

NINADAM CINEMA



## 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం
### నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.



## సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే
### విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్, ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదు రుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.




## 'దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సిరీస్
### పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్ స్టార్‌లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకె క్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.



## థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ
### లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు- కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.





## గుడ్ వైఫ్ వెబ్ సిరీస్‌తో
### వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741